
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 21 మార్చి 2023

మండలంలో 6 వేల ఎకరాల్లో పంట నష్టం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం రాత్రి కురిసినభారీ ఈ దురుగాలులు, వడగళ్ల వానకు సుమారు 6 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని పలువురు రైతులు తెలిపారు అలాగే ట్రాన్స్‌కోకు మండలంలో రూ.20 లక్షల మేర నష్టం జరగడంతో అధికారులు హుటా హుటిన వెళ్లి పనులు పూర్తి చేసేందుకు చర్య తీసుకుంటున్నారు.శనివారం రాత్రి ఒక్కసారి గా ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో మండలంలోని జలాల్‌పురం, వెలిశాల,మామిడాల, సిద్ధిసముద్రం, రాజానాయక్‌తండా, తాటిపాముల, నందాపురం, తిరుమలగిరి తదితర గ్రామాల్లో సుమారు రూ.6 కోట్ల మేరకు నష్టం జరిగినట్లు పలువురు రైతుతు తెలిపారు. విద్యుత్ స్తంభాలు విరగడం, వైర్లు తెగిపోవడంతో జలాల్‌పురం, వెలిశాల, మామిడాల గ్రామాల్లో విద్యుత్ సరఫరా లేక అంధకారంగా మారాయి.మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు పంటనష్టాన్ని పరిశీలించారు.కూలిపోయిన స్తంభాలను, విద్యుత్‌ను పునరుద్ధరించేందుకు ట్రాన్స్‌కో ఏఈ చర్యలు చేపడుతున్నారు.

పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

అకాలవర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గుడిపాటి నర్సయ్య డిమాండ్ చేశారు.సోమవారం ఆయన తిరుమలగిరి మండల పరిధిలోని జలాలపురం,మామిడాల ,గొట్టిపర్తి, వెలిశాల గ్రామాలలో పర్యటించి వరి,మామిడి పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దొంగరి గోవర్ధన్,చేటిపల్లి శేఖర్, చిలుకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలతోనే తిరందాసు గోపికి నిజమైన నివాళి

- సెమినార్‌లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-భువనగిరి

నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాడి గత ఆరు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన తిరందాసు గోపి ఆశ యాలను సాధించడమంటే కార్మికుల సమస్యలపై, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లపై పోరాటం ద్వారానే అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తిరందాసు గోపి ఆరవ వర్ధంతి సందర్భంగా లేబర్ కోడ్‌లు - కార్మికులపై ప్రభావం అనే అంశంపై ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేశం అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కమిటి సభ్యుడిగా సీఐటీయూలో సుదీర్ఘకాలం పనిచేసి రోడ్డు ప్రమాదంలో మరణించిన గోపికి నిజమైన నివాళులర్పించడమంటే కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లపై పోరాటం చేయడమే అని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందన్నారు. 8 గంటల పనిని కూడా ప్రశ్నార్థకం చేస్తూ యాజమాన్యాలు కార్మికుల శ్రమశక్తి ని యథేచ్ఛగా దోచుకునే విధంగా 12 గంటలు కార్మికుల పనిని పెంచడం చాలా దుర్మార్గమన్నారు. మోడీ స్నేహితుడైన అదాని కి ప్రభుత్వ సొమ్మును దోచిపెట్టిందని యస్‌బీఐ, ఎల్‌ఐసిల డబ్బులను అదానికి అప్పజెప్పారని విమర్శించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 28 న భువనగిరికి రానున్న జనచైతన్య యాత్రలో అదేవిధంగా నూతనంగా నిర్మించిన జిల్లా ఆఫీసు భవన ప్రారంభోత్సవ సభలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా, కూరెళ్ల రాములు, జిల్లా సహాయ కార్యదర్శులు బోడ ఉదయభాగ్య, గొరిగె సోములు, సుబ్బూరు సత్యనారాయణ, జిల్లా పశుమిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, మిషన్ భగీరథ యూనియన్ అధ్యక్షులు సిహెచ్ శ్రీను, జిల్లా కమిటి సభ్యులు పొట్ట యాదమ్మ, బొడ్డుపల్లి వెంకటేష్, గందమల్ల మాతయ్య, పుప్పాల గణేష్, నల్లాల బిక్షం, పోతరాజు జహంగీర్, బత్తుల దాసు, శ్రీలత, మంచాల మధు, గాడి శ్రీను, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ సాక్షిగా మహిళా ఆత్మహత్యాయత్నం

- లైంగికవేధింపులు చేస్తున్నారని విలపించిన మహిళ
- పోలీసులుపట్టించుకోవడంలేదని ఆవేదన

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



ఓ మహిళ తనపై లైంగిక వేధింపులు జరుగుతున్నా పోలీసులు, అధికారులు పట్టించుకోవడంలేదనే ఆవేదనతో సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలోనే ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధపడింది. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుక భాగంలో కూర్చున్న సదరు మహిళ ఒంటిపై పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టె తీసుకొని నిప్పటించుకునేలోపు అక్కడే ఉన్న పోలీసులు స్పందించి నివారించారు. ఒకవేళ అక్కడ ఉన్న సిబ్బంది స్పందించకపోతే పరిణామాలు చాలా తీవ్రంగా ఉండేవి. ఈ ఘటన చూసిన అధికారులంతా ఒక్కసారిగా అవాక్కయ్యారు. అనంతరం ఆ మహిళ తన భర్త కూతురుతో కలిసి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి తనపై జరుగుతున్న వేధింపులను బోరుణ విలపిస్తూ వివరించారు. తన బాధను ఎంతో ఓపికగా విన్న కలెక్టర్ ఫిర్యాదును జిల్లా ఎస్పీకి పంపిస్తూ కలవాల్సిందిగా సూచించారు. తప్పకుండా చర్యలు తీసుకుంటారని వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా బాధిత మహిళా మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వినాయక విగ్రహాలు తయారు చేసి అమ్ముకుంటూ జీవనం వెళ్లదీస్తూ ఉంటానని తెలిపారు.అయితే ఆ పక్కనే మరో ముగ్గురు వ్యక్తులు కూడా వినాయక విగ్రహం తయారీ వ్యాపారం చేస్తూ ఉంటారని పేర్కొన్నారు.మూడు నెలలుగా తనపై ఆ ముగ్గురు వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, అనేక రకాలుగా బ్లాక్మెయిల్ చేయడం, డబ్బు ఆశ చూపడం లాంటి పనులతో నిత్యం ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఇదే విషయమై మిర్యాలగూడ పట్టణంలోని ఒకటవ పోలీస్ స్టేషన్‌లో 2023 జనవరిలో 22 వ తేదీన ఫిర్యాదు చేశామన్నారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోగా ఆ స్టేషన్ ఇన్స్పెక్టర్ తమనే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేధింపు దారులపై కేసు నమోదు చేయమంటే మరో కేసును బూచిగా చూపించి తనను వేధిస్తున్నారే తప్ప వేధింపుదారులపై కేసు నమోదు చేయడం లేదని పేర్కొన్నారు.

28న మల్లారెడ్డి మారక భావన ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్/ఆలేరురూరల్



భువనగిరిలో ఈనెల 28న దుంపల మల్లారెడ్డి స్మారక భవన ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కోరారు. ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం సోమవారం టిఎన్జీవో భవనంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మహోజ్వల పోరాట చరిత్ర కలిగి తెలంగాణ సాయుధ పోరాటంలో భువనగిరి ప్రాంతానికి వన్నె తెచ్చిన మహావీరుడు దుంపల మల్లారెడ్డి స్మారక భవనం పట్టణంలో నిర్మించుకున్నట్టు తెలిపారు. ఈ భవన ప్రారంభోత్సవం ఈనెల 28న జన చైతన్య యాత్ర భువనగిరికి వస్తున్న సందర్భంగా పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో జరుగుతున్న జన చైతన్య యాత్ర 28న ఉదయం ఆలేరు పట్టణానికి వస్తుందన్నారు. పట్టణ శివారు యాత్రకు స్వాగతం పలికి బైక్ ర్యాలీ ద్వారా యాత్ర భువనగిరి పట్టణం వరకు నడుస్తుందన్నారు. అనంతరం భువనగిరి పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి పార్టీ కార్యాలయం ఎదుట స్థలంలో బహిరంగ సభ అనంతరం భవన ప్రారంభోత్సవం ఉంటుందని దీనికి పార్టీ శ్రేణులు సానుభూతిపరులు ప్రజాతంత్ర వాదులు అందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల సంపదను ఆదాని అంబానీలకు దోచిపెడుతుందని పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ ధరలను పెంచి నష్టాల్లో ఉన్న కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే ప్రయత్నం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న దోపిడీ విధానాలను ప్రజలకు తెలియజేయడం కోసమే సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర నిర్వహిస్తుందన్నారు. ఈ యాత్ర ద్వారాబీజేపీ అసలు రూపాన్ని ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ.ఇక్బాల్ ,సీనియర్ నాయకులు ఘనగాని మల్లేష్ ,సత్య రాజయ్య, నల్లమాస తులసయ్య, మోరిగాడి రమేష్ ,దాసి శంకర్, వడ్డేమాన్ బాలరాజు, చెన్న రాజేష్, కాసుల నరేష్ ,మొరిగాడి అజయ్, వడ్డెమాను విప్లవ్, మోరిగాడి అశోక్ ,మురిగాడి అంజయ్య ,గొడుగు దాసు, మాదాని నవీన్ ,సంఘీ రాజు ,జాలపు లక్ష్మి, కేతావత్ లక్ష్మి ,నిడిగొండ వాలి ,కటకం సుదర్శన్, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ కృషి ఎంతో అభినందనీయమని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం పట్టణకేంద్రంలోని బంగారిగడ్డలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శశిధర్, డాక్టర్ సౌజన్యలు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. పది లక్షల 70వేల రూపాయలతో ఏర్పాటుచేసిన నోట్ బుక్స్, బ్యాగులు, వాటర్ బాటిళ్లు, హార్లిక్స్ ప్యాకెట్స్, షడ, సాక్స్ విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, ప్రధానోపాధ్యాయులు మారయ్య, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, అధికారులు వెంకటేశ్వర్లు, సాయికృష్ణ, ఉపాధ్యాయులు, వైద్యులు పాల్గొన్నారు.



పేటలో ప్రాణం తీసే చెట్లు..?

- పట్టణంలో విస్తరించిన కోనొకార్పరస్ చెట్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పర్యావరణ పరిరక్షణ అహ్లాదకరమైన వాతావరణం ఉండాలని ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం హరితహారం పథకం కింద మొక్కలు పెంచడం జరుగుతుంది.హరితహారం పథకం రూ. లక్షల ప్రజాధనం ఖర్చు చేస్తున్నారు.అందులో భాగంగానే సూర్యాపేట ఫారెస్ట్ డిపార్టుమెంట్, పురపాలక అధికారులు,పాలకులు పట్టణంలోని ప్రధాన రహదారికి అటుపక్క ఇటుపక్క మధ్యలో హరితహారం పథకం కింద అందం కోసం, పర్యావరణ రక్షణ కోసం మొక్కలు నాటారు.అందులో కోనొకార్పొరస్ మొక్కలు నాటారు.పట్టణంలోని ప్రస్తుతం అవి పెరిగి పెద్దవృక్షాలను తలపిస్తున్నాయి.సహజంగా చెట్లు మానవాళిని,జీవనకోటికి ఆహ్వానిస్తూ వాటిని హక్కున చేర్చుకుంటాయి.ఒక చెట్టును పెంచుతున్నామంటే ఆ చెట్టు ద్వారా ప్రాణకోటికి ఆక్సిజన్ అందిస్తూ, మనిషికి ఆయుష్షును పెంచుతాయి.కానీ మానవమనుగడకు హాని చేసేవి కార్పొరస్ చెట్లు అని వృక్ష శాస్త్రవేత్తలు వెల్లడించారు.తక్కువ సమయంలో ఎక్కువ ఎత్తులో పెరిగె కోనొకార్పరస్ మొక్కలు పెంచారు.వీటివల్ల మనుషులకు, పక్షులకు ప్రాణనష్టం జరుగుతుందని తెలుసుకొని ప్రభుత్వాలు ఈ మొక్కలను పెంచడం,నాటడం నిషేధించారు.సూర్యాపేట పట్టణంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పురపాలక అధికారులు రూ.లక్షలు ఖర్చు చేసి విషగాలులును ఇచ్చే మొక్కలను పెంచారు.ఈ చెట్ల ద్వారా ప్రాణాలు పోతాయని తెలుసుకొని ఇప్పటికే కొన్ని మున్సిపాలిటీలలో నాటిన మొక్కలను తొలగించారు.కానీ సూర్యాపేట పట్టణంలో అధికారులు పట్టించుకోవడం లేదు.కరోనాసోకిన వ్యక్తి శ్వాసకోశ సమస్యలతో ఎలా ఇబ్బందులు పడతారో ఈ చెట్ల నుంచి పీల్చుకునే గాలితో అంతటి ప్రమాదం ఉంటుందని పర్యావరణవేత్తలు వెల్లడిస్తున్నారు. అదేవిధంగా భూమి లోపటికి 80 మీటర్ల లోతువరకు వీటి వేర్లు వ్యాపించి భుగర్భజలాలను పీల్చుకుంటాయని భూగర్భ జల నిపుణులు ప్రభుత్వాలకు నివేదికలు అందజేశారు.సమాజంలో జీవకోటికి ప్రాణహాని తలపెట్టే ఈచెట్లను కింది వేర్లతో సహా తొలగించాలని పర్యావరణవేత్తలు,ప్రజలు కోరుతున్నారు.

ఫారెస్టు డిపార్టుమెంట్‌వారిని సంప్రదించాలి

మున్సిపల్ కమిషనర్-రామాంజనేయులు

సూర్యాపేట ప్రారంభం నుంచి జనగాం ఎక్స్‌రోడ్డు వరకు, ఫారెస్ట్ డిపార్టుమెంట్ వారు ఈ మొక్కలు నాటారు.ఈనాడు ఆఫీసు నుండి శాంతినగర్ వరకు మున్సిపాలిటీ పరిధిలోకి వస్తాయని వాటిపై మాకు సంబంధం లేదు.మున్సిపల్ అధికారి అడగగా ఆ మొక్కలను మేము నాటలేదు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వాళ్లే నాటారు.వారినే సంప్రదించాలి.

వ్యాపారరంగంలో వినూత్న ఆలోచనలతో విస్తరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

కొత్త కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో విస్తరించి ప్రజల మన్ననలను పొంది, ఆదాయ మార్గాలు పెంచుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం రాత్రి స్థానిక త్రివేణ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రెడ్‌బకెట్ బిర్యానీ అవార్డుల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెడ్ బకెట్ బిర్యానీ అనగానే కార్పొరేట్ సంస్థ అనుకున్నా మన్నారు.సూర్యాపేటకు చెందిన హోటల్ రంగంలో అనుభవం గడించిన అబ్దుల్‌బారి రెండు తెలుగు రాష్ట్రాలలో 115 బ్రాంచిలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అభినందించారు.నేడు ప్రతి ఒక్కరూ ఇంగ్లీషు బ్రాండెడ్ వస్తువులు, కాఫీలు, చికెన్‌సెంటర్ల పట్ల మొగ్గు చూపుతున్నారన్నారు.విదేశీ బ్రాండెడ్ వస్త్రాలకు అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేస్తున్నారన్నారు.అంతకంటే నాణ్యతగల వస్త్రాలు స్థానిక మార్కెట్‌లో లభించినప్పటికీ ఆదరణ లేదని పేర్కొన్నారు.అమెరికాలో పారవేసే చికెన్‌లెగ్ పీస్‌లతో ఇండియాలో కెఎఫ్‌సీ పేరుతో వ్యాపారం చేస్తున్నారని తెలిపారు.సూర్యాపేటలో వ్యాపారం ప్రారంభించి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 115 శాఖలుగా విస్తరించిన రెడ్‌బకెట్ బిర్యానీ వ్యవస్థాపకులు అబ్దుల్‌బారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల యజమానులకు అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాటలు, డ్యాన్స్‌లతో ఉత్సాహంగా నిర్వహించారు.రెడ్ బకెట్ బ్రాండ్ అంబాసిడర్ మేఘనకుమారి, సినీనటుడు కొనిదెల పవన్ తేజ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ పుట్ట కిషోర్, యజమానులు అబ్దుల్ బారి, జువేద్, ఎండి ఉబేద్ తదితరులు పాల్గొన్నారు.



కోరం లేక రెండోసారి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా

హుజూర్‌నగర్ :హుజూర్‌నగర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేక సోమవారం రెండోసారి వాయిదా పడింది.ఈనెల 19వ తేదీ ఆదివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు మండలంలోని ఏడుగురు ఎంపీటీసీలకు, అన్ని గ్రామాల సర్పంచులకు, కో ఆప్షన్‌సభ్యులకు,సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమాచారం పంపామని ఎంపీపీ గూడెం శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం సమావేశం నిర్వహించగా అధికారులే తప్ప ఎంపీటీసీలు సర్పంచులు రాకపోవడంతో మొదటిసారి వాయిదా వేశారు.తిరిగి సమావేశం ఈనెల 20వ తేదీ సోమవారం నిర్వహిస్తున్నట్టు సంబంధిత ప్రజాప్రతినిధులకు అధికారులకు సమాచారమిచ్చారు.అయితే సోమవారం 11:30 వరకు కూడా బీఆర్ఎస్ ఎంపీటీసీలు, సర్పంచులు సమావేశానికి హాజరు కాకపోవడంతో సరైన సంఖ్యాబలం లేక రెండోసారి కూడా వాయిదాపడింది.మొత్తం ఏడుగురు ఎంపీటీసీ ఉండగా కేవలం కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఒక్కరూ మాత్రమే సమావేశానికి హాజరయ్యారు.మరో సర్పంచ్ హాజరయ్యారు. సమా ప్రభుత్వ నిబంధన ప్రకారం సమావేశం నిర్వహించడానికి సరైన సంఖ్యా బలం రెండో రోజు కూడా లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేశామని ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీఓ శాంతకుమారి తెలిపారు. సమావేశం వాయిదా పడడంతో సమస్యలను చర్చించే అవకాశం లేకుండా పోయింది .ముఖ్యంగా వేసవికాలం కావడంతో గ్రామాలలో మంచినీటి సరఫరా,విద్యుత్, పారిశుధ్య, హరితహారం, గ్రామాలలో నూతన రోడ్ల నిర్మాణం,డ్రయినేజీల నిర్మాణం తదితర ప్రాధాన్యత ప్రాముఖ్యత కలిగిన అంశాలు చర్చించుకునే అవకాశాలు లేకుండా పోయింది.సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ల పరిష్కారం దిశగా చేయాల్సిన ప్రయత్నాలకు అవకాశం లేకుండాపోయింది.ఆ సమావేశానికి బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురుఎంపీటీసీలు, సర్పంచులు రాకపోవడానికి ముఖ్య కారణం కొంతకాలంగా స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఎంపీపీ గూడెం శ్రీనివాస్ మధ్య నెలకొన్న భేదాభిప్రాయాలే ప్రధానమైన కారణమని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు.



ఘనంగా తానునాయక్ వర్ధంతి

మఠంపల్లి : మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సోమవారం తానునాయక్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ గిరిజనసంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలునాయక్, రాష్ట్ర నాయకులు భూక్యా పాండునాయక్, నాయకులు ఎం.స్వామి నాయక్, బి.సురేష్‌నాయక్, శ్రీనునాయక్, కోటయ్య పాల్గొన్నారు.

రిపోర్టర్ సైదులుకు ఆర్థికసాయం అందజేత

తుంగతుర్తి :తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన లోకం తీరు దినపత్రిక మండలం న్యూస్ రిపోర్టర్ ఇరుగు సైదులు ఇంటి పైకప్పు పగిలింది. విషయం తెలుసుకున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు సురేష్, పాల్గొన్నారు.



స్వల్ప కాలిక కోర్సులకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రధానమంత్రి కౌషిక్ వికాస్ యోజన పథకం కింద స్వల్పకాలిక కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రభుత్వ ఐటీఐ బాలుర ప్రిన్సిపాల్ ఎం.గోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనల తెలిపారు. 15 నుండి 45 సంవత్సరాల వయస్సు గల స్త్రీ, పురుష అభ్యర్థులు ఎనిమిదో తరగతి నుండి డిగ్రీ వరకు చదివి పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు pmkvy. skillindia. gov. in ద్వారా దరఖాస్తు చేసుకొని నేరుగా ఐటీఐ కళాశాలలో సంప్రదించాలని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్‌తో పాటు ఉపాధి అవకాశాన్ని కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9640494682,లేదా 8686880100ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అమ్మనబోలు గ్రామంలో శనివారం రాత్రి ఈదురుగాలికి ఇంటి రేకులు పగిలి తలకు గాయమైన కొల్లోజు రామాచారిని సోమవారం శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో పరామర్శించి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిన్నెల శివప్రసాద్, జేరిపోతుల రమేష్, యూనస్ పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

కంటి వెలుగు... సమస్యలు తొలుగు...

- జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు
- 41 రోజుల్లో సుమారు 3,77,214 మందికి కంటి పరీక్షలు
- లక్ష్యంలో 52 శాతం మందికి పరీక్షలు పూర్తి
- కార్యక్రమానికి విశేష స్పందన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టర్

కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి దృష్టి లోపాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలు నల్లగొండ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ముఖ్య మంత్రి కే..చంద్ర శేఖర్‌రావు అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో జనవరి 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా సమస్యలు దూరమవుతున్నాయని ప్రజలు సంబరపడుతున్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కండ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తుండటంతో తీసుకున్న వారు మురిసిపోతున్నారు. కంటి చూపు సరిగ్గా కనిపించక ఇబ్బందులు పడుతున్న మాకు తమ దగ్గరికే వచ్చి కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించి తమ జీవితాల్లో వెలుగు నింపుతున్న ముఖ్యమంత్రి సల్లగుండాలని తమ దీవెన లిస్తున్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని జూన్ 15 వరకు కొనసాగించనున్నారు. సెలవు దినాల్లో మినహా సిబ్బంది స్థానికంగానే అందుబాటులో ఉంటూ పరీక్షలు త్వరగా పూర్తిచేసేలా చొరవ చూపుతున్నారు. ఇచ్చిన లక్ష్యాల పూర్తికి కసరత్తు చేస్తున్నారు.



74 బృందాల ఏర్పాటు....

కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు 74 బృందాలతో పాటు ఒక బఫర్ బృందాన్ని ఏర్పాటు చేశారు. మండలాలలో, పురపాలికల్లో పనిచేస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను యూనిట్‌గా తీసుకొని గ్రామాలను ఎంపిక చేశారు. ఆశాలు, ఏఎంఎంలు, అధికారులు గ్రామాల్లో జనాభా వారీగా వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పురపాలిక చైర్మెన్, కమిషనర్లు, కౌన్సిలర్లు సహాయం తీసుకుంటూ ఆ ప్రాంతంలోని 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు.

3.77 లక్షల మందికి పరీక్షలు.. 52 శాతం పూర్తి...

నల్లగొండ జిల్లాలోని మొత్తం 844 గ్రామపంచాయతీలు, 8 పురపాలిక సంఘాల పరిధిలోని 182 వార్డుల్లో రెండో విడతలో భాగంగా సుమారు 7.90 లక్షల మందికి పరీక్షలు చేయాలనేది వైద్య ఆరోగ్యశాఖ అధికారుల అంచనా వేసి ఇప్పటివరకు 3,77,214 మందికి కంటి పరీక్షలు చేశారు. 56,817 మందికి ఉచితంగా రీడింగ్ అద్దాలు పంపిణీ చేశారు. అలాగే ప్రిస్క్రిప్షన్ అద్దాలు 39,442 మందికి అవసరం కాగా తగిన విధంగా తయారు చేయించి ఇవ్వనున్నారు. ఇప్పటికే 16,377 ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేశారు. జిల్లాలోని కొన్ని పంచాయతీలు, పురపాలికల్లోని వార్డులు ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల్లో పలు శిబిరాలు శతశాతం చేసి ఆదర్శంగా నిలిచాయి. ప్రిస్క్రిప్షన్ రాసిన వాటికి సంబంధించి వారం పది రోజుల్లో కళ్ళజోళ్ళు రానున్నాయని తెలిపారు. ఇన్ఫెక్షన్లు ఉన్న వారికి చుక్కల మందుతో పాటు ఏ, డీ, బీ కాంప్లెక్స్ మాత్రలు పంపిణీ చేస్తున్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి వైద్యులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

మందగిస్తున్న చూపు...

జిల్లాలో సుమారు 7.90 లక్షల మంది ఉండగా 3,77,214 మందికి పరీక్షలు పూర్తయ్యాయి. చాలా మందిలో కంటి సమస్యలు వెలుగు చూస్తున్నాయి. యువత ఎక్కువగా చరవాణి, కంప్యూటర్ వినియోగంతో కంటి చూపు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 40ఏళ్లు దాటిన వారిలోనూ చూపు మందగిస్తుంది.

శిబిరాలు ఎంతో ఉపయోగకరం...

వల్లందాసు దశరథ (చిట్యాల మండలం ఆరెగూడెం)



కళ్ళు సరిగ్గా కనబడనందున చూయించుకునేందుకు కంటి వెలుగు వైద్య శిబిరానికి వచ్చాను. శిబిరాల్లో కంటి పరీక్షలను బాగానే చేస్తున్నారు. నేను కంటి పరీక్షలు చేయించుకున్నాను. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పేదలకు వరంగా మారింది. మాలాంటి మధ్య తరగతి ప్రజలకు ఈ శిబిరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. డాక్టర్లు కళ్లను పరీక్షించి ఉచితంగా అద్దాలు ఇచ్చారు. ఇప్పుడు నా చూపు మెరుగుపడింది. అద్దాల నాణ్యత కూడా చాలా బాగుంది.

పరీక్షలు బాగా చేస్తున్నారు...

ఆనగంటి బుచ్చమ్మ (చిట్యాల మండలం పెద్దకాపర్తి)



తరచూ తలనొప్పి వస్తుండటం వలన శిబిరానికి వెళ్లి చూయించుకున్నాను. డాక్టర్లు పరీక్షలు చేసి అద్దాలు ఇచ్చారు. గతంలో ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు వెచ్చించి పరీక్షలు చేయించుకున్నాను. అద్దాలు కొనాలంటే కూడా ఇబ్బందులు పడేవారం. ఇప్పుడు గ్రామాలకే వచ్చి పరీక్ష చేసి ఉచితంగా అద్దాలు, మందులు ఇవ్వడం సంతోషంగా ఉంది. ఇప్పుడు సమస్య కొంతమేర తగ్గింది. మాలాంటి వారికి ఈసేవలు మేలు చేస్తున్నాయి. దూరప్రాంతాలకి వెళ్లి పరీక్షలు చేసుకునే బాధ తప్పింది.

ఇబ్బందులు లేకుండా చర్యలు...

మహమ్మద్ మజిబ్ (ఆప్తమాలిక్ అసిస్టెంట్)



పీహెచ్సీ డాక్టర్ సహకారంతో కార్యాచరణ ప్రకారంగా పీహెచ్సీ పరిధిలోని గ్రామాల్లో నేత్ర పరీక్షలు చేస్తున్నాం. ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతిరోజు లక్ష్యం కంటే ఎక్కువగానే పరీక్షలు నిర్వహిస్తున్నాం. అవసరమైనవారికి రీడింగ్ కళ్లద్దాలు వెంటనే ఇస్తున్నాం. ప్రిస్కిప్షన్ అద్దాలు కొన్ని రోజులు గడువుపెట్టి బాధితుల ఇంటికి చేరవేస్తున్నాం. కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్లు చేసుకోవాలని చెబుతున్నాం.

సాయుధ పోరాటంను హిందూ, ముస్లిం ఘర్షణగా చిత్రీకరిస్తున్న బీజేపీ

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి

నవతెలంగాణ-చిట్యాల



సాయుధ పోరాటంను హిందూ, ముస్లీం ఘర్షణగా బీజేపీ చిత్రీకరిస్తుందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఆదివారం రాత్రి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిలుగా చెరుపల్లి, ముందుగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి, తుమ్మల వీరారెడ్డితో హాజరై మాట్లాడారు. ముందుగా వారు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత మల్లు స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలో పుట్టినా అణగారిన వర్గాల కోసం అన్న భీమ్‌రెడ్డి నరసింహారెడ్డితో కలిసి పని చేశారన్నారు. అనంతరం మల్లు వెంకట నరసింహారెడ్డితో పెళ్లయిన తర్వాత వారితో కలిసి తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ పట్టి నిజాంను తరిమారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేడు బీజేపీ వక్రీకరిస్తూ హిందూ, ముస్లిం ఘర్షణగా చిత్రీకరిస్తూ యువతను మతం పేరట రెచ్చగొడుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో అనేక మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీనివాసులు, మండల కమిటీ సభ్యులు నేలికంటి నరసింహ, గ్రామశాఖ నాయకులు నాతి వెంకటరామయ్య, పాపిరెడ్డి, ఆరూరి శంబయ్య, దేశబోయిన లింగస్వామి, దేశబోయిన నరసింహ, మామిడి రాములు, పోలగోని సత్తయ్య, సురకంటి బుచ్చిరెడ్డి, అరూరి నరసింహ, ఆరూరి దుర్గయ్య, మేడబోయిన యాదయ్య, ఎంపాల లచ్చిరెడ్డి, దాసరి బిక్షం, బొంగు నరసింహస్వామి, చిర్రగోని లింగయ్య, దేశబోయిన ఐలయ్య, కోరగొని అంజయ్య, సంజీవ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు గోలి సాయికిరణ్, అంతటి సురేష్, పవన్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ హటావో... దేశ్‌కో బచావో...

- మల్లు స్వరాజ్యం ఆశయాలను సాధించాలి
- ప్రథమ వర్ధంతి సభలో జూలకంటి, సాగర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



దేశానికి ప్రమాదకరంగా మారిన మోడీ హటావో... దేశ్‌కో బచావో అనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకెళ్తున్నామని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ.సాగర్ తెలిపారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ సోమవారం స్థానిక టీఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ దేవుళ్ళ సెంటిమెంట్‌తో ప్రజల్లో విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ఆరోపించారు. దేశానికి అమ్మకానికి పెట్టిన మోడీని అధికారం నుంచి దించేసి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని, ప్రభుత్వ రంగ సంస్థలను హోల్‌సెల్‌గా కార్పోరేట్ సంస్థలకు అమ్ముతున్నాడని ఆరోపించారు. అలాంటి మోడీని గద్ద దింపేందుకు ప్రజల సిద్ధం కావాలని కోరారు. రైతులకు రుణమాఫీ చేయాలని, కూలీలకు ఉపాధి కల్పించాలని, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీసీఐ కేంద్రాన్ని ఎత్తివేసి పత్తి కొనుగోలు చేయకుండా పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. కేంద్రం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 26న జన చైతన్య యాత్ర మిర్యాలగూడకు వస్తుందని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. చిన్న వయసులోనే ఎర్రజెండాను చేతబోని భూస్వాములకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాలు మల్లు స్వరాజ్యం నిర్వహించిందని తెలిపారు. దోపిడీకి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి చివరి శ్వాస వరకు ఎర్రజెండా సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నాయకురాలు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ఆమె పాత్ర కీలకమన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాలను నివేదిశారని ఆమె పోరాటాలు మరువలేనిదన్నారు. చట్టసభల్లో ఆమె మాట్లాడే తీరు అందరినీ ఆకట్టుకునేదని, ఆనాడే ఆమె మాటే.. తూటా అని చెప్పుకున్నారని గుర్తు చేశారు. ఎన్నో త్యాగాలు చేసి పార్టీ బలోపేతం కోసం పాటుపడ్డారని తెలిపారు. ఆమె ఆశయ సాధన కోసం కార్యకర్తల కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.శ్రీరాంనాయక్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడవత్ రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశు రాములు, ఆయూబ్, శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, మల్లు వంశీరెడ్డి, వేములపల్లి వైస్ ఎంపీపీ గోవర్ధన, నంద్యాల కృపాకర్‌రెడ్డి, బక్క శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనచైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈనెల 27న నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి జనచైతన్య యాత్ర చేరుకుంటుందని తెలిపారు. యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు మర్రి వెంకటయ్య, బి ప్రకాశరావు, సాకుంట్ల నరసింహ, బాలస్వామి, అంబేద్కర్, ఒంటెపాక సైదులు పాల్గొన్నారు.

ప్రజా వాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులు ఆయా శాఖల అధికారులు సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరం పరిష్కరించాలని సబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఫిర్యాదు దారుల నుండి స్వయంగా దరఖాస్తు స్వీకరిస్తూ వారి సమస్యను సావధానంగా వింటూ ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ మెంట్ చేస్తూ క్షుణ్ణంగా దరఖాస్తును పరిశీలించి సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంకు జిల్లా అధికారులు అందరూ హాజరు కావాలని, ఫిర్యాదుదారుల సమస్యను ముందే పరిశీలన చేసి అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ పీడీరాజ్ కుమార్, పరిశ్రమల శాఖ జీఎం కోటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ



ఈనెల 17 నుండి 29 వరకు నిర్వహించే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన జన చైతన్య యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేసేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ శక్తులను అడ్డుకునేందుకు సీపీఐ(ఎం), అఖిల భారత కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో మార్చి 17 నుండి 29 వరకు జరిగే జన చైతన్య యాత్రలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, మేధావులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, ఉప్పునూతల వెంకటయ్య, ఎడ్ల అంజయ్య, ఎడ్ల నరసింహ, పొలగొని రాములు, ఆవుల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



మాడుగులపల్లి : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 29 వరకు నిర్వహించే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కల్వలపలెం గ్రామంలో నిర్వహించిన శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యమంలో శ్రీకర్, నాగమణి, మల్లారెడ్డి, చారి, బిక్షం, లింగరాజు, సైదమ్మా, అనూష, లక్ష్మి, తదితులున్నారు.

పోలీస్ గ్రీవెన్స్‌డేతో బాధితులకు బరోసా

- పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ అపూర్వరావు



నవతెలంగాణ-నల్లగొండ

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

పశు మిత్రలకు వేతనం నిర్ణయించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రభుత్వం డ్వాక్రా సంఘాలలో చురుకైన మహిళలను గుర్తించి ట్రెనింగ్ ఇప్పించి పశు వైద్య శాఖలో గ్రామీణ ప్రాంతాలలో పశువులకు, గొర్రెలకు, మేకలకు, గేదెలకు అనేక రకాల వైద్య సేవలు చేస్తున్న పశు మిత్రలందరికీ కనీస వేతనం నిర్ణయించాలని, ఆశా వర్కర్ల మాదిరిగా పారితోషకాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశు మిత్రల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు, కోళ్లకు వ్యాధులు, తదితర జబ్బులకు మందులు వేస్తూ రైతులకు చేదోడు వాదోడిగా ఉంటున్న పసుమిత్రలకు ఎలాంటి వేతనం లేకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వీరికి కనీస వేతనం నిర్ణయించాలని, గుర్తింపు కార్డు, యూనిఫాం, ప్రమాద బీమా, పీఎఫ్ ఈఎస్ఐ, టీఏ, డీఏలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పసుమిత్రల యూనియన్ జిల్లా అధ్యక్షులు పీ.మనిషా, ప్రధాన కార్యదర్శిగా అండెం సునీత, జిల్లా నాయకులు కొండా శ్రీదేవి, జే.రాధిక, ఎస్‌కే. అస్మ, మాధవి, భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో స్టోరీ నారేషన్, అబాకాస్ పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం నారేషన్, అబాకాస్ పోటీలు నిర్వహించారు. జోనస్ స్థాయిలో పోటీ నిర్వహించగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎనిమిది శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ విద్యార్థులు హాజరై ప్రతిభ కనబరిచారు ఈ సందర్భంగా ఆ పాఠశాల డిజీఎం సుధాకర్ ఆర్ఐ సుజిత కోఆర్డినేటర్ ఉమేష్ ప్రైమరీ కో రమేష్ మిర్యాలగూడ టెక్నో స్కూల్ బ్రాంచ్ టూ ప్రిన్సిపాల్ కుసుమ బ్రాంచ్ బి ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి జోనల్ అకౌంటెంట్ నాగేందర్ పర్యవేక్షించి సహకరించారు అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో స్టోరీ నారేషన్ అబాకాస్ ఇన్చార్జిలు ప్రైమరీ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ



షాప్ శెట్టర్ కట్ చేసి అందులోని సరకు తరలించిన వారిపై చర్యలు తీసుకోవాని, తనకు న్యాయం చేయాలని శాంతి నగర్ వాసి సయ్యద్ అబ్రర్ ఆదివారం కోరారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ షాప్ యజమానితో వివాదం కేసు కోర్టు పరిధిలో ఉండగా ఈ నెల 14న కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సోనా లెదర్ వర్క్ షాప్ శెట్టర్ తీసి అందులోని 35లక్షల విలువైన సరకు, మూడున్నర లక్షల నగదు ఎత్తు కెళ్ళినట్లు ఆరోపించారు. షాపులో సరుకు మాయమవుతుందని ముందే గ్రహించి పోలీసులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. వివాదం కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ షాపు ఖాళీ చేయమని చెప్పుతున్నారని, కొన్ని సందర్భాల్లో బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై టూ టౌన్ పోలీస్‌లకు పిర్యాదు చేశానని, న్యాయం చేయాలని కోరారు.

తిరందాసు గోపి స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-నల్లగొండ



సీఐటీయూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తిరందాసు గోపి స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. కార్మిక ఉద్యమ నేత తిరందాస్ గోపి 6వ వర్ధంతి సీఐటీయూ జిల్లా కార్యాలయం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేసి దోపిడీ నుండి విముక్తి చేయడమే లక్ష్యంగా అనేక కార్మిక ఉద్యమాలు నిర్మించిన చరిత్ర తిరందాస్ గోపిదని ఆయన సేవలను కొనియాడారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీకి కార్మిక వర్గం రైతన్న వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం సమస్యల పైన నిరంతరం నికరంగా పోరాడమే తిరందాసు గోపికి అర్పించే నిజమైన నివాళులన్నారు. ఈ వర్ధంతి సభలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణచారి, జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య, చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ, జంజీరాల శ్రీనివాస్, నాయకులు ఎన్.సుందరయ్య, ఆర్ .రామచంద్రు, పేర్ల సంజీవ, దండంపెల్లి సైదులు, సైదులు, పీ.మనీషా, ఏ.సునీత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ జయప్రదం చేయండి

- పట్టణంలో కరపత్రాల పంపిణీ



నవతెలంగాణ-నల్లగొండ

దేశంలో బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికే ఏప్రిల్ 5న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి రైతాంగం, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 43 వ వార్డు ప్రభుత్వ హాస్పిటల్ సర్కిల్లో కరపత్రం విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందర ధరలు తగ్గిస్తానని, యాటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్లో 15 లక్షలు వేస్తామని వాగ్దానాలు చేసిన మోడీ వాగ్దానాలకు భిన్నంగా కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, ఈ విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న మూడు సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని తెలిపారు. కాకులను కొట్టి గద్దలకేసిన చందంగా దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టే విధానాలపై, మతోన్మాద రాజకీయాలపై ప్రజలు సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు పాలాది కార్తిక్, సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు సాగర్ల యాదయ్య, గడ్డం రాములు, రామకృష్ణారెడ్డి, మారయ్య, గనిపల్లి రాములు, నాయిని నరసమ్మ, చెరుపల్లి శివమ్మ, శ్యామల ప్రసన్న, మేరెడ్డి నీలమ్మ, నాయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

కుమారుల నుండి రక్షణ కల్పించాలని వినతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వృద్ధాప్యంలో పోషణ చూడమని వేడుకుంటే తన పేరున ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకుని తనను, తన భార్యను చంపుతామని కుమారులు బెదిరిస్తున్నారని వారి నుండి రక్షణ కల్పించాలని కోరుతూ మునుగోడు మండలం పలివెల గ్రామానికి చెందిన పంతంగి లింగయ్య సోమవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమారుల నుండి రక్షణ కల్పించాలని, గతంలో ఈ విషయంపై చాలామంది అధికారులకు పిర్యాదు చేసినట్టు, కౌన్సిలింగ్ ఇచ్చినట్టు తెలిపారు. అయినప్పటికి స్థానిక రాజకీయ నాయకులు సర్పంచ్, జెడ్పీటీసీలతో ప్రోత్సలంతో మా కుమారులు పంతంగి వెంకటయ్య, పంతంగి శంకరయ్యలు మమ్ములను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వృద్ధుల రక్షణ చట్టం 2007 ప్రకారం చర్యలు తీసుకుంటామని 2021 అక్టోబర్ 25వ తేదీన రోజున ఇచ్చిన ఆర్డర్ పేపర్ ప్రకారం మాకు న్యాయం చేయాలని కోరారు.

ఎన్జీలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో జువాలజీ అపార్ట్‌మెంట్, డాక్టర్ గంజి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం (వరల్డ్ స్పారో డే)ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథిగా పర్యావరణ ప్రేమికుడు సురేశ్ గుప్త హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణ, పిచ్చుకల పరిరక్షణ ప్రతిపౌరుడి బాధ్యతగా నిర్వహించాలన్నారు. కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ వెంపటి శ్రీను, ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకట్‌రెడ్డిలు విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణ కోసం దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థుల చేత కళాశాల ఆవరణంలోని పక్షుల కోసం ఆహార ధాన్యపు తొట్టెలు కట్టించారు. ఈ కార్యక్రమంలో జువాలజీ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు మహేశ్వరి, సరిత, గిరిబాబు, అనిత, వెంకటయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రామదేవతలను పూజించుకోవడం గొప్ప శుభ పరిణామం

- డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామదేవతలను పూజించుకోవడం చాలా శుభపరిణామని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్ అన్నారు.సోమవారం స్థానిక ఒకటవ వార్డు కుడకుడలో నిర్వహించిన గంగదేవమ్మ పండుగలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దగొళ్ళ బొల్లం వెంకన్న, బొల్లంమల్లేష్, ఆవుదొడ్డి శ్రీకా ంత్, కంచుగట్ల సందీప్, వల్లపునరేష్, వల్లాలనరేష్, రెడ్డ బోయిన సైదులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఇటీవల కురిసిన అకాలవర్షానికి పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలోని వీఎన్.భవనంలో నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం,అధికారులు పంటనష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.ఆరుగాలం శ్రమించి తీరా పంట చేతికి వచ్చే సమయానికి వర్షాల కారణంగా పంట దెబ్బ తినడం వల్ల రైతు ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. రాళ్ల వర్షం కారణంగా మామిడి, వరి,మిరపతోటలు పూర్తిగా దెబ్బతిని నేలరాలాయన్నారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు ఓరుగంటిఅంతయ్య, జోగునూరి దేవరాజ్, చింతకుంట్ల సుశీల,రమేశ్, వెంకయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంత కేశవ్ తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగే గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో ఫిర్యాదుదారుడు నుంచి వచ్చిన విన్నపాలను పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు.జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్లకు 12 దరఖాస్తులు, ఆర్డీవోకి 4 దరఖాస్తులు, టీఎస్‌ట్రాన్స్‌కో ఒక దరఖాస్తు, డీడబ్ల్యూఓ నాలుగు దరఖాస్తులు, డీఈఓ ఒకదరఖాస్తు, డీటీడీఓకు ఒకటి, డీఆర్ఓ సూర్యాపేటకు 1 దరఖాస్తు, పీడీ డీఆర్‌డీఓకు 4, ప్రభుత్వఆస్పత్రిపై 5 దరఖాస్తులు మొత్తం 33 దరఖాస్తులు వచ్చాయన్నారు.వీటిలో ఎక్కువగా రెవెన్యూకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు.ఈ దరఖాస్తులను త్వరగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్, డీఆర్ఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏఓ శ్రీదేవి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 20వ తేదీ నుండి 28వ తేదీ వరకు బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ప్రకారం బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు బార్ అసోసియేషన్ చీఫ్ ఎలక్షన్ అధికారి మంత్రి ప్రగడ రాజారాం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తనను చీఫ్ ఎన్నికల అధికారిగా, అసిస్టెంట్ చీఫ్ ఎన్నికల అధికారిగా మంద వెంకటేశ్వర్లను ప్రస్తుత కార్యవర్గం నియమించడం జరిగిందన్నారు.అందులో భాగంగా వ్యాలిడేటెడ్ అడ్వకేట్ ఓటర్ లిస్ట్ కోర్టు ప్రాంగణంలో పెట్టడం జరిగిందన్నారు.ఈనెల 21వ తేదీన నామినేషన్ల ఫైలింగ్ ఉదయం 10:30 నుండి సాయంత్రం మూడు గంటల వరకు జరుగుతుంది. ఈనెల 23వ తేదీన స్క్రూటి ని ఆఫ్ నామినేషన్, డిక్లరేషన్ ఆఫ్ నామినేషన్స్ జరుగుతాయని అన్నారు. ఈనెల 24వ తేదీన విత్ డ్రాయల్స్ ఆఫ్ నామినేషన్స్, ఈనెల 28వ తేదీన 10 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని, అదే రోజున మూడు గంటలకు కౌంటింగ్, డిక్లరేషన్ ఆఫ్ రిజల్ట్ ఉంటాయని తెలిపారు.



30 ఏండ్లుగా ఎన్నో సేవలందించారు

నవతెలంగాణ-చిలుకూరు

30ఏండ్లుగా ఏండ్లుగా గ్రామంలో ఎంతోమందికి సేవలు అందించారని జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు అన్నారు.సోమవారం మండలంలోని ఆచార్యగూడెం గ్రామానికి చెందిన రేవూరి వెంకటేశ్వర్లు (67) గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన భౌతికాయానికి శ్రద్ధాంజలి ఘటించిన మాట్లాడారు.గ్రామంలో ఏ ఇంటిలోనైనా విషజ్వరాలు ప్రబలినా వెంకటేశ్వర్లు ఊటా ఊటన ఇంటికి చేరుకొని గ్రామీణ వైద్యం చేస్తూ ఎంతోమంది మనల్ని పొందారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూసీ లక్ష్మీనారాయణ ఉపసర్పంచ్ సారెడ్డి నర్సిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగేంద్రబాబు, గ్రామ పెద్దలు ఉన్నారు.



అతి తక్కువ వడ్డీకే బంగారురుణాలు

నవతెలంగాణ-మునగాల

రైతులకు అతి తక్కువ వడ్డీకే గోల్డ్‌లోన్స్ అందిస్తామని కెనరా బ్యాంకు వరంగల్-1రీజినల్ మేనేజర్ సీవీ.రాంబాబు తెలిపారు.సోమవారం కెనరాబ్యాంక్ మునగాల శాఖలో ప్రత్యేక విభాగమైన గోల్డ్‌లోన్ ప్లాజాను ప్రారంభించి మాట్లాడారు.కెనరా బ్యాంక్ నందు వేగవంతమైన బంగారు రుణాలను అందించేందుకు ప్రత్యేక విభాగమైన గోల్డ్‌లోన్ రాజాను ఏర్పాటు చేశామన్నారు.కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే ఖాతాదారులకు బంగారు రుణాలను అందించడం ఈ యొక్క ప్లాజా ఉద్దేశమని చెప్పారు.ఏ మాత్రం ముందస్తు చెల్లింపుచార్జీలు ఉండవని తెలిపారు.బ్యాంకులో అకౌంట్ లేని వారికి అకౌంట్ ఓపెన్ చేసి బంగారు రుణసౌకర్యం కల్పిస్తామని చెప్పారు.ప్రతి గ్రాము బంగారానికి అత్యధిక రుణాన్ని తక్కువవడ్డీకి అందిస్తామని తెలిపారు.వ్యవసాయదారులు, చిన్న, మధ్యతరగతి వ్యాపారులు రుణసౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ మధుసూదన్ బ్యాం క్ సిబ్బంది పాల్గొన్నారు.



'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు.సోమవారం పట్టణపరిధిలోని దద్దనాల చెరువుకాలనీ, ఒకటో వార్డు కాలనీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.తమకు సమీపంలో ఆయా వార్డులలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి దృష్టిలోపాలున్న వారంతా హాజరై పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జన చైతన్యయాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజికన్యాయం కోసం సీపీఐ(ఎం) అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా మార్చి 25,26వ తేదీలలో జిల్లావ్యాప్తంగా జరిగే జనచైతన్య యాత్రలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డిభవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కేంద్ర బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మోడీ, అమిత్‌షాల నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రూ.లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతుందన్నారు.దేశమంటే అంబానీ, అదానిల తొత్తుగా బీజేపీ ప్రభుత్వం మార్చివేసిందన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నూనెల ధరలు మూడు రెట్లు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగాన్ని మొత్తం కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతుందని విమర్శించారు.ఒకే భాష పేరుతో హిందీ, సంస్కృతాన్ని ప్రజలపై రుద్దుతున్నారని తెలిపారు. విద్యలో జ్యోతిష్యాన్నిసంస్కృతాన్ని పాఠ్యాంశాలుగా మార్చారన్నారు.రాజ్యాంగయంత్రాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కూల్చి వేస్తూ ప్రజాస్వామ్యాన్ని అవహేళనం చేస్తున్నారని విమర్శించారు. తినే తిండిపై, వేసుకునే బట్టలపై ఆధిపత్యం చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.రాష్ట్రంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని బీజేపీ కలలు కంటుందన్నారు.ఆ కలలను కల్లోలు చేసే సత్తా రాష్ట్రంలో కమ్యూనిస్టులకు ఉందన్నారు.కేంద్రం అనుసరిస్తున్న ప్రజా



వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జన చైతన్య యాత్ర రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందన్నారు.అందులో భాగంగా మార్చి 25వ తేదీన జన చైతన్య యాత్ర జిల్లాలోని కోదాడ మండలం శాంతినగర్‌లో ప్రవేశిస్తుందన్నారు.ఈ సందర్భంగా ఈనెల 25న కోదాడ,హుజూర్‌నగర్ పట్టణ కేంద్రాల్లో భారీ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.26న నేరేడుచర్ల పట్టణకేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సభలకు బీజేపీయేతర శక్తులు, వామపక్ష శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయాలని కోరారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్,జిల్లాపల్లి నర్సింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, చిన్నపంగనర్సయ్య పాల్గొన్నారు.

ఠానునాయక్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలి

- రైతుసంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాట యోధులు జాటోత్ ఠానునాయక్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గిరిజన సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన ఠాను నాయక్ 73వ వర్ధంతిసభలో ఆయన మాట్లాడారు.తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో పీడిత ప్రజల విముక్తి కోసం నాటి నిజాం రజాకార్ల దోపిడీకి



వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తుపాకీ చేత బట్టి గిరిజన తండలా విముక్తి కై పోరాడి నేల కొరిగిన వీరుడు ఠాను నాయక్ అని కొనియాడారు.తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య రాజేందర్‌నాయక్ మాట్లాడుతూ నాడు నిజాం అతని సైన్యం చేసిన దురాగతాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి భూమిలేని పేదలకు భూమి పంచిన వీరుడు అన్నారు.నాటి పాలకులు అవలంబిస్తున్న విధానాల వల్ల పేదలు గిరిజనులు బతకలేని స్థితిలో ఉన్నారన్నారు.విద్య, వైద్యంతో పాటు అన్ని ప్రభుత్వరంగాలను ప్రయివేటుపరం చేశారాని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యాయన్నారు.భూమి లేని గిరిజన పేదలకు మూడెకరాలు ఇవ్వాలని, గిరిజనబంధును అమలు చేయాలని కోరారు.గిరిజనులకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, సీఐటీయూ జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వినోద్, ధనియాకులశ్రీకాంత్, పట్నం జిల్లా కార్యదర్శి జె.నర్సింహారావు, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చినపంగ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

కదలండి కార్మికులారా చలో ఢిల్లీకి

- భవన నిర్మాణకార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని హెచ్చరిస్తూ తలపెట్టిన సీఐటీయూ, వ్యవసాయ కార్మికసంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మజ్దూర్- కిసాన్ సంఘర్షణ ర్యాలీకి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నకరం కోటంరాజు పిలుపునిచ్చారు. కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచిపెట్టె కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించడమే కార్మికుల లక్ష్యమన్నారు.సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అనంతులమల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాటాడారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు.1979 వలస కార్మికులచట్టం 1996 భవననిర్మాణకార్మిక చట్టం 1998 సెస్ చట్టాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, కార్యదర్శి నెమ్మాది



వెంకటేశ్వర్లు, సహాయకార్యదర్శి ఏకలక్ష్మి, భవననిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సంఘం యల్క సోమయ్యగౌడ్, ఉపాధ్యక్షులు తిరుమలేష్,కరిమెల శేఖర్, సహాయకార్యదర్శి లకావత్ బాలాజీనాయక్, లింగయ్య, వెంకన్న శ్రీనివాస్, శేఖర్,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం కోరారు.సోమవారం మండలపరిధిలోని సోలిపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగుశిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.కంటి సమస్యలు ఉన్నవారు తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం మన ఊరు- మనబడి పథకంలో భాగంగా పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు.పనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీరవోలు శోభారాణి,వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌నాయుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి,సపావత్‌తండా సర్పంచ్ లాలునాయక్, ఉపసర్పంచ్ నర్రాసుగుణమ్మ, వార్డు సభ్యులు ఈదుల భవాన, బండి లక్ష్మమ్మ,గోగిరెడ్డి వెంకట్ రెడ్డి,తడకమళ్ళ సుధాకర్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఆశీర్వదించాలని కేసీఆర్‌ను కోరిన మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్ ఆవిర్భావం నుండి తాను నియోజకవర్గంలో పార్టీబలోపేతం కోసం కృషి చేశానని, తనకు ఒక్కసారి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే గెలిచి తీరుతానని రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మెన్ మందుల సామేల్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని దేవునిగుట్టతండాలో వెలిసిన వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.10వేలు అందజేసి మాట్లాడారు.ఈ మేరకు అయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి తాను కేసీఆర్ వెంట ఉంటూ తుంగతుర్తి నియోజకవర్గంలో పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను అమలు చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేశానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అలుపెరుగని పోరాటాలు చేశానన్నారు. రాష్ట్ర ఏర్పాటులో నియోజక వర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, నియోజకవర్గంలో ఎక్కువ ప్రజా ప్రతినిధులను గెలిపించిన చరిత్ర తనకు ఉందన్నారు. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నం చేశానన్నారు. తన కృషిని గుర్తించి. ముఖ్య మంత్రి కేసీఆర్ రెండుసార్లు కార్పొరేషన్ పదవులు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు . నియోజకవర్గంలో అత్యధికంగా మాదిగ సామాజిక వర్గం ఉన్నందున ఉద్యమకారునిగా, కార్మికునిగా గుర్తించి, ఈసారి తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పూసపెల్లి భిక్షం,ఓరుగంటి సత్యనారాయణ, కృష్ణ,రవి,రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ గౌడలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరిగుట్టలో వేలాదిమంది గీత కార్మికులతో జరిగిన బహిరంగ సభలో 25 తీర్మానాలు చేసి ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశామన్నారు.ద్విచక్ర వాహనాలు ఇస్తామన్నారు.గీతన్నబంధు, గీతన్నబీమా,పదిరోజుల్లో ఎక్స్‌గ్రేషియా, సొసైటీలకు లిక్కర్ షాపులు ఇస్తామన్నారు.ఇచ్చిన మాట ప్రకారం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెల్గూరి గోవిందు, మడ్డి అంజిబాబు మాట్లాడుతూ 2022-23 బడ్జెట్‌లో కేటాయించిన డబ్బులు టాడి కార్పొరేషన్ కు ఇవ్వాలని తద్వారా సేఫ్టీ మోకు, ద్విచక్ర వాహనాలు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల భూములకు ధరలు విపరీతంగా పెరగడంతో భూ యజమానులు తాటి ఈత చెట్లు తొలగిస్తున్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి సొసైటీకి ఐదెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెన్షన్ రూ. 5వేలకు, ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. గౌడ యువతీ యువకులకు ఉపాధి కలిగించేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో నీరా, తాటిఉత్పత్తుల పరిశ్రమ పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని భిక్షం, జిల్లా సహాయకార్యదర్శి ఉయ్యాల నగేష్,గుణగంటికృష్ణ, బోడపట్ల జయమ్మ, కొండ అన్నపూర్ణ,బాలగోని రేణుక, జెర్రిపోతుల కృష్ణ,బత్తులజనార్దన్, బట్టుపల్లి నాగమల్లయ్య, నోముల వెంకన్న, బుర్ర యల్లగౌడ,దోనేటి పిచ్చయ్య, బెల్లంకొండ వెంకటేశ్వరు,పొడిశెట్టి సైదులు, అబ్బ గాని కాశయ్య, ఆకులరమేశ్,మండవ సైదులు, బెల్లంకొండ ఇస్తారు,కారింగులసైదమ్మ, మామిడి భద్రమ్మ, గుణగంటి వెంకన్న, బుర్ర పూలమ్మ, బోడ సైదులు బత్తిని రాములు కప్పల సత్యనారాయణ పెండెం వెంకయ్య మామిడి ఎంకన్న చనగాని సైదులు పందిరి సైదులు గుండు అంజయ్య అబ్బ గాని యాదగిరి ఎలుగూరి జానయ్య మండలి జాన్‌పాషా వల్లభదాసు దుర్గయ్య కార్యాల గురవయ్య గుణగంటి సైదులుతదితరులు పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్‌కు చేసిన పదో తరగతి ప్రశ్నాపత్రాలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఏప్రిల్ మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రాలు రూట్ ఆఫీసర్, మండల విద్యాధికారి పి.చత్రు నాయక్ ద్వారా స్వీకరించి అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించి ట్రంకు పెట్టెలను సీల్ చేసి కట్టుదిట్టమైన భద్రత కొరకు పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచామని పరీక్షాకేంద్రాల చీఫ్ ఎల్.శ్రీనివాసరావు,ఎన్.శ్రీనివాసరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ అధికారులు వై.వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్లు, వీరనారాయణ,సెక్యూరిటీ అధికారులు పాల్గొన్నారు.



'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఈనెల 27న ఢిల్లీలో తలపెట్టిన ధర్నాకు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు పిలుపునిచ్చారు.సోమవారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు.ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ ఇచ్చిన పిలుపుమేరకు మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి చలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఎలమర్తిరాము,ఎమ్మార్పీఎస్ కోదాడ మండల ఇన్‌చార్జి పిడమర్తి వెంకట్రావు, ఎమ్మెస్పీ మునగాల మండల నాయకులుఅంజయ్య,శ్రీనివాస్, అనంతగిరి మండల నాయకులు కుటుంబరావు, పట్టణ ఇన్‌చార్జి ఏపూరి సత్యరాజ్, పిడమర్తి చిన్నవెంకటరావు, ప్రవీణ్, నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మన్నా జలధార వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామ ప్రజల దాహం తీర్చేందుకు దాతలు ముందుకొచ్చి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు.మండలపరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో మన్నా చర్చి ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆమె సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామినేని పుష్పవతి క్రిష్టయ్య, పాస్టర్లు డాక్టర్ సల్మాన్, బొల్లెద్దు దయాకరరాజు, మండల ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పేరాల రాజారత్నం, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని గ్రామానికి చెందిన నుచ్చు కృష్ణ సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకోగా భువనగిరి ఎంపీ కోమటరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ నానం పద్మ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో రూ.48వేలచెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాట రమేష్, మాజీ సర్పంచ్ సురుపంగ మధవి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మజ్జిగ కుమార్, ఉపాధ్యక్షులు ధాసరపు నర్సింహ, ముత్యాల మైసయ్య, కోశాధికారి ఏలూరి శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మానుపూరి సంతోష్, కార్యదర్శి నుచ్చు కుమార్, సహాయ కార్యదర్శి దాసరపు రామకృష్ణ, పార్టీ సలహాదారులు ధంతూరి ఇస్తారి పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

ప్రశ్నాపత్రాలు లీకేజీకి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ మాట్లాడుతూ టీఎస్పీఎస్ చైర్మెన్ జనార్ధన్ రెడ్డి బాధ్యత రహితంగా వ్యవహరించడం వల్లనే ప్రశ్నాపత్రం లీకేజీలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్, ఎనగందుల సుధాకర్, ముత్యాల మనోజ్ , జిల్లా అధ్యక్షులు మాచర్ల వినయ్, జిల్లా కమిటీ సభ్యులు కాకునూరి మహేందర్, బద్దం వాసుదేవ రెడ్డి, బత్తిని వరుణ్, మంగ కిరణ్, భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు అవెజ్ చిస్తి, అధ్యక్షులు కొల్లూరి రాజు, శ్రీలత అసెంబ్లీ కమిటీ సభ్యులు దయ్యాల శ్రీశైలం, చిన్న పాక బాలస్వామి పాల్గొన్నారు.

వడగండ్ల వానకు పంట నష్టం


రామన్నపేట


చౌటుప్పల్‌రూరల్

నవతెలంగాణ -రామన్నపేట

ఆదివారం ఉరుములు ఈదురుగాలులతో కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి పంట చేలను మండల వ్యవసాయ అధికారులు సోమవారం మండలంలోని కొమ్మాయిగూడెం, సిరిపురం, వెల్లంకి గ్రామాలలో ఆయా గ్రామాల రైతులతో కలిసి పరిశీలించారు. పంట నష్టం నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు.

అకాల వడగండ్ల వర్షంతో తీవ్రంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కొమ్మాయిగూడం గ్రామ సర్పంచ్ జల్లెల లక్ష్మమ్మ పెంటయ్య వ్యవసాయ అధికారులను కోరారు. ఆకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వానకు వరిదాన్యం దెబ్బతిని పంట నష్టపోవడంతో వ్యవసాయ అధికారులు పంటల పరిశీలనకు రాగా వారితో కలసి పరిశీలించారు. ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గురజాల యాదిరెడ్డి, అంజిరెడ్డి, ఎర్ర కాటమయ్య, ఐలమ్మ, చంద్రయ్య, రేపాక గణేష్, రేపాక రమేష్ తదితరులు ఉన్నారు.

మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం కురిసిన వడగండ్ల వానకు గ్రామానికి చెందిన కునూరు ముత్తయ్య అనే రైతు వద్ద రూపని పెద్దులు అనే రైతు కౌలుకు తీసుకొని సుమారు ఎకరం పైచిలుకు భూమిలో వేసిన కాకర, బీరకాయ, కీరదోస, టమాటా తోట పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ తోటలో ఎక్కువ భాగం పందిరి కాకరకాయ పంట ఉండగా మరికొంత భాగంలో బీరకాయ, కీర దోసకాయ, టమాట తోటవేశారు. తీగ జాతికి సంబంధించిన మొక్కలు కావడంతో వడగండ్ల వర్షానికి రాళ్ల దెబ్బలు తాకి తీగ ఎక్కడికి అక్కడ మొక్కలు మొక్కలు అయింది. దీంతో ఆకులు, తీగ ఆరుబట్టి కనిపిస్తున్నాయి. పూత, ఆకులు మొత్తం రాలిపోగా పిందెలకు రాళ్ల దెబ్బ తాకడంతో అవి పూర్తిగా దెబ్బతిన్నాయి.

పెట్టుబడి పోయినట్టే.... పరిహారం అందించాలి- కౌలు రైతు రూపని పెద్దులు

సిరిపురం గ్రామానికి చెందిన కునూరు ముత్తయ్య అనే రైతు వద్ద నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని, కొంత వరి, మరికొంత వివిధ రకాల కూరగాయల సాగు చేపట్టాను. ఇందుకోసం సుమారు లక్ష రూపాయల వరకు పెట్టుబడి ఖర్చయింది. ఆదివారం కురిసిన వడగండ్ల వర్షానికి కాకరకాయ, బీరకాయ, కీరు దోసకాయ తీగలు మొత్తం రాళ్ల దెబ్బలకు ముక్కలు ముక్కలుగా తెగిపోయాయి. పిందెలు దెబ్బతిన్నాయి అక్కడక్కడ ఉన్న పూత మొత్తం రాలిపోయింది. ఇక కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు. మొత్తం పెట్టుబడి తీగ మొత్తం లక్ష రూపాయల పెట్టుబడి నేలపాలైంది. ప్రభుత్వం వ్యవసాయ అధికారులు ఎంతో కొంత పరిహారాన్ని అందించడంతోపాటు సబ్సిడీ పైన వివిధ రకాల కూరగాయలు విత్తనాలు అందించాలి.

చౌటుప్పల్ రూరల్ : చౌటుప్పల్ మండలంలో ఆదివారం కురిసిన వడగళ్ల వానకు వరి పంట, కూరగాయల సాగు పంటలు నష్టపోయినట్లు మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అన్నారు. మందొల్ల గూడెం, ఎస్ లింగోటం, తాళ్ల సింగారం, సైదాబాద్, పంతంగి గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో సుమారు 1750ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని అన్నారు. 25 ఎకరాల్లో కూరగాయల సాగు దెబ్బతిన్నట్టు పంట నష్టం ప్రాథమిక అంచనాలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్టారెడ్డి, సర్పంచు బాతరాజు సత్యం, రైతులు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపడ్డ మౌలిక వసతులు

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ -బీబీనగర్

తెలంగాణ రాష్టం ఏర్పడిన పాఠశాలలో మెరుగుపడ్డాయని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి అన్నారు, సోమవారం నాడు మండలంలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించి శంకుస్థాపన చేసింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మండల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన వసతులు ప్రయివేటు పాఠశాలకు దీటుగా ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని



కోరారు. మనం మక్తఅనంతరం, రుద్రవెల్లి,రాఘవపురం,రహీంఖాన్ గుడం ,పెద్దపలుగు తండాలలో ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి సీడీపీ నిదుల ద్వారా నిర్మించిన కమ్యూనిటీ భవనాలను ఎమ్మెల్సీ తో కలిసి ఆయన ప్రారంభించారు, లక్ష్మీదేవి గూడం గ్రామంలో ఎన్.ఆర్.ఇ. జి .ఎస్ నిధుల ద్వారా నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, జడ్పిటిసి గోళి ప్రణీత పింగళ్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బస్సు నుండి జారిపడి బాలుడు మృతి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

ప్రమాదవసాత్తు బస్సు నుండి జారి పడి బాలుడు మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సైదిరెడ్డి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోహైదరాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ కుమారుడు అభిలాష్(5) పోచంపల్లి పట్టణ కేంద్రంలో ప్రయివేటు పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడు సోమవారం స్కూలుకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదవసాత్తు జారిపడి మృతి చెందాడు. భువనగిరి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు . నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎర్రజెండా నీడలో కార్మికులు, కర్షకుల కోసం..

గోపి నిరంతరం పోరాటాలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-ఆలేరురూరల్/ఆలేరుటౌన్

ఎర్రజెండా నీడలో కార్మికులు కర్షకుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన వ్యక్తి కామ్రేడ్ తిరందాసు గోపి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో తిరందాసు గోపి ఆరో వర్ధంతి నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుత కార్మికులు కర్షకుల కోసం ఎర్రజెండా నీడలో నిరంతరం పోరాడిన వ్యక్తి గోపి అని కొనియాడారు .దోపిడీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాలు నిర్వహించడమే గోపి కి నిజమైన నివాళి అని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ , మండల కార్యదర్శి వెంకటేష్, మోరిగాడి రమేష్, సత్య రాజయ్య, నల్లమస తుల్సయ్య ,చెన్న రాజేష్ ,కాసుల నరేష్ ,వడ్డెమాలు విప్లవం ,కాసుల నరేష్ , మాదాని నవీన్ ,వడ్డెమాను బాలరాజు ,ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు ,మోడీ గారి అజయ్ ,అశోక్, అంజయ్య, గొడుగు దాసు, సంఘి రాజు, జాలపు లక్ష్మీ ,సంఘీ రాజు ,కితావత్ లక్ష్మీ ,నీడిగొండ వాలి, సుదర్శన్ , యాదగిరి పాల్గొన్నారు.


ఆలేరురూరల్/టౌన్


భువనగిరి

భువనగిరి : కార్మిక ఉద్యమ నేత, సాహిత్య సాంస్కృతిక, అభ్యుదయ భావాలను ప్రజలకు పెంపొందించడానికి నిరంతరం కృషిచేసిన కష్టజీవుల, పేదల గొంతుక తిరందాసు గోపి ఆరో వర్ధంతి స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేద్దామని తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మెన్ గద్దె నర్సింహ మాట్లాడుతూ పిలుపునిచ్చారు. సోమవారం తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో గోపి ఆరో వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ తిరందాసు గోపి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికుల పోరాటాలకు నాయకత్వం వహించి ముందుండి పనిచేసిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి కొండమడుగు నర్సింహ నాయకులు దయ్యాల నర్సింహ , గడ్డం వెంకటేష్ , బొడ్డుపల్లి వెంకటేష్, సందెల రాజేష్,పి.యాదమ్మ పాల్గొన్నారు.


సంస్థాన్‌నారాయణపురం


చౌటుప్పల్

సంస్థాన్‌నారాయణపురం : కార్మికు ఉద్యమ నేత తిరందాసు గోపి లేకపోవడం కార్మిక ఉద్యమాలకు తీరని లోటని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామంలో సీఐటీయూ నాయకులు తిరందాసు గోపి 6వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారానే తిరందాస్ గోపి ఆశయాలు నెరవేరుతాయన్నారు. గోపి కార్మిక సంఘం నాయకుడిగా అనేక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించారన్నారు. పదిఏండ్ల పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా సీఐటీయూ అధ్యక్షులుగా,యాదాద్రి జిల్లా కార్యదర్శిగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడినట్లు గుర్తు చేశారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరు నిర్మల, గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి,రైతు సంఘం మండల కమిటీ సభ్యులు సిరగోని మార య్య, మహిళా సంగం సభ్యులు గంగాదేవి పుష్పమ్మ, గుండు మంగమ్మ, మారమ్మ నాయకులు యాదయ్య గోపాల్, దశరథ పాల్గొన్నారు.

రామన్నపేట : కార్మికుల సమస్యల పరిష్కారంలో పట్టువిడవక పోరాడిన కార్మిక నాయకుడు తిరందాసు గోపి అని సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు అన్నారు. సీఐటీయూ జిల్లా మాజీ కార్యదర్శి తిరందాసు గోపి వర్ధంతి మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు నకిరెకంటి రాము, భవన నిర్మాణ కార్మిక సంఘం టౌన్ అధ్యక్ష,కార్యదర్శులు రాసాల రమేష్, వెంకట్ రెడ్డి, పేయింటింగ్ వర్కర్స్ మండల అధ్యక్షులు తెల్ల శేఖర్, ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షుడు మేకల జలెందర్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: కార్మిక ఉద్యమ నాయకుడు సీపీఐ(ఎం) మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు తిరందాసు గోపి వర్ధంతిని సోమ్మవారం మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి కూడలి వద్ద నిర్వహించారు గోపి చిత్రపటానికి బండారి శ్రీరాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ క్లస్టర్ కార్యదర్శి దేవేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పొట్ట యాదమ్మ, నాయకులు పాశం బాలయ్య, పొట్ట నరసమ్మ, మైసమ్మ, పాపమ్మ , పొట్ట సుగుణ, పొట్ట దేవమ్మ కాడిగళ్ళ బాబు పాల్గొన్నారు.

తుర్కపల్లి: నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాడి గత ఆరు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన తిరందాసు గోపి ఆశ యాలను సాధించడమంటే కార్మికుల సమస్యలపై,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లపై పోరాటం ద్వారానే అని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం స్థానికఆ సంఘ మండల కార్యాలయంలో తిరందాసు గోపి వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూమండల నాయకులు గుండెబోయిన బలరాం, దొమ్మేటి వెంకన్న కొక్కొండ పోచయ్య, సోమల మల్లేష్, గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : అమరజీవి కామ్రేడ్ తిరందాసు గోపి ప్రజాతంత్ర ఉద్యమం కోసం పనిచేస్తున్న వారందరికి స్ఫూర్తిదాయకులని సీపీఐ(ఎం) మండల, మున్సిపల్‌కమిటీల కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో, పార్టీ పట్టణ కార్యాలయంలో గోపి 6వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గోపి ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) బలోపేతం కోసం ఎనలేని కృషిచేశారని తెలిపారు. పేద ప్రజలకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషిచేశారని తెలిపారు. అనేక రంగాల శ్రామికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని పేర్కొన్నారు. నేడు యువత గోపిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు ఆకుల ధర్మయ్య, గోశిక కరుణాకర్, చింతకింది పాండు, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బోయ యాదయ్య, బత్తుల దాసు, గువ్వల చంద్రయ్య, నీల సైదులు, సాతిరి మనోజ్‌కుమార్, దాసరి ప్రకాశ్, యాట ముత్యాలు, మల్లేశ్ పాల్గొన్నారు.

గోనూర్ హిమసింధుకు బంగారు పతకాలు

నవతెలంగాణ - భువనగిరి

హైదరాబాద్ ఆర్టీలరీ సెంటర్ గోల్కొండ అథ్లెటిక్స్ స్టేడియంలో తేదీ 19 మార్చి 2023 న జరిగిన కే లో ఇండియాలో అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో పట్టణానికి చెందిన గోనూరు హిమ సింధు షార్ట్ పుట్ , డిస్కస్ త్రోలో రెండు బంగారు పథకాలు సాధించినట్టు జిల్లా యువజన క్రీడల అధికారి కె.ధనుంజయ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరు ప్రస్తుతానికి బీబీనగర్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆర్మ్డ్ ఫోర్స్ డిగ్రీ కళాశాలలో బీఏ సెకండ్ ఇయర్ చదువుతున్నారని తెలిపారు. వీరు గతంలో కూడా స్టేట్ షార్ట్ పుట్ ,డిస్కస్ త్రో లో కూడా ఆడి రెండు బంగారు పథకాలు సాధించినట్టు పేర్కొన్నారు. ఇంకా ఎన్నెన్నో పథకాలు సాధించి జిల్లా కు మంచి పేరు తీసుక రావాలని కోరారు.

జమ్మాపురం మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

హనుమాపురం గ్రామ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్న బతిన్ని అంతయ్య (65)అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతిచెందగా, టీడీపీ నాయకులు ఆయన పార్థివ దేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు మన్నే సంజీవరావు, ఎలిమినేటి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, నాయకులు ఏనా బోయిన కనకరాజు, పెద్దింటి కొండల్ రెడ్డి, రేగు బీరప్ప పాల్గొన్నారు.

నీటి సంపులోపడి బాలుడు మృతి

నవతెలంగాణ -రామన్నపేట



నీటి సంపులో పడి 18 నెలల బాలుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం... రామన్నపేట పట్టణానికి చెందిన కందుల వేణు స్రవంతి దంపతుల చిన్న కుమారుడు కందుల నిహాన్ (18 నెలల) బాలుడు ప్రమాదవశత్తు ఇంటి సమీపంలో ఉన్న నీటి సంపులో పడి మృతి చెందాడు. తండ్రి వేణు బైక్ పై కిరాణా షాపుకు తీసుక వెళ్లి, తిరిగి ఇంటిముందు వదిలి, వేణు ఇంటి లోపలికి వెళ్ళు అని చెప్పి వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. బాలుడు ఇంటి ముందు ఉన్న నీటి సంపుపై ఇనుప రేకు పైకప్పుగా వేసి ఉన్న దానిపై బాలుడు కాలు పెట్టగానే నీటి సంపులోపులో పడిపోయాడు. వెంటనే అ రేకు మూత పరిస్థితికి చేరుకుంది. బాలుడు తండ్రి వెంబడి వెళ్లాడని తల్లి స్రవంతి తన పనిలో తాను నిమగ్నమైంది. వేణు బావి వద్ద నుంచి వచ్చేసరికి చిన్నబాబు ఏడు అని అడిగాగా ఇంటిముందు దింపి వెళ్లాను అని వెతకడం ప్రారంభించారు. అనుమానంతో నీటి సంపులో చూసేసరికి శవమై తేలాడు. వెంటనే రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్టుగా తెలిపారు. తండ్రి వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై లక్ష్మయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఎంపీడీవో రాములుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడగానే కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్ ,డైలీ వేజ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని సీఎం కేసీఆర్ వాగ్దానం చేశారన్నారు. కార్మికులకు ప్రతినెల మొదటి వారంలో జీతం ఇవ్వాలివ్వాని, మల్టీపర్పస్ విధానం రద్దుచేయాలని, ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక వర్గం నాయకులు రేవనపల్లి లచ్చయ్య ఏర్పుల సైదులు అనంతల మాధవి నందిపేట అందాలు ఎర్ర లక్ష్మయ్య రొమ్ముల క్రాంతి అంతటి లింగస్వామి జనగాం లక్ష్మమ్మ రేవనపల్లి సుజాత జనగాం భాగ్యమ్మ వాంకుడోత్ రాజా కరెంటు జయ గడ్డం అండాలుగంగాదేవి సతీషు వాంకుడోత్ మోత్యా తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



పశుమిత్రలకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి, డీఆర్‌డీఓపీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పశు మిత్ర యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రులకు వేతనం నిర్ణయించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి ,జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీలత, నాయకులు కావ్య రమాదేవి, ప్రేమలత, అనిత పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పురపాలక సంఘంలో సోమవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తు చేసుకున్న 15 మంది లబ్దిదారులకు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ అధ్వర్యం లో రూ.1,501,740 విలువైన చెక్కులను వివిధ వార్డులలో పంపిణీ చేశారు . ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ,వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్,జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి ,జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ ,కౌన్సిలర్లు బేతి రాములు ,కందుల శ్రీకాంత్ ,మాజీ ఇంచార్జ్ సర్పంచ్ దాసి సంతోష్ ,కో .ఆప్షన్ మెంబర్ సీస రాజేష్ ,పట్టణ ఉపాధ్యక్షుడు బింగి రవి ,ప్రధాన కార్యదర్శిలు పాశికంటి శ్రీనివాస్ ,పత్తి వెంకటేష్ ,ఆర్గనైసింగ్ సెక్రెటరీ కూతాటి అంజన్ కుమార్ , మాజీ మార్కెట్ డైరెక్టర్ మొరిగాడి ఇందిర ,మోర్తాల రమణ రెడ్డి ,సీస ప్రవీణ్,.షాబొద్దీన్ ,వస్పరి రవి తదితరులు పాల్గొన్నారు.



సీపీఆర్, ఏఈడీ సిస్టమ్‌పై శిక్షణ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

కార్డియాక్ హెల్త్ కేర్ సిస్టమ్‌ను సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రభుత్వం ప్రతిష్ఠ చేస్తుందని ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో మీటింగ్ హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు పర్యవేక్షణలో జిల్లా అధికారులకు, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇవ్వగా, ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగమన్నారు.ప్రజలు సడెన్ కార్డియాక్ అరెస్ట్ వంటి అత్యవసర సమయాల్లో సమర్థవంతంగా స్పందించగనికి సీపీఆర్ , ఏఈడి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ సడెన్ కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు, ప్రతి క్షణం ముఖ్యమైనదన్నారు. ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లో ఉన్న మొదటి



వరస పనిచేసే అన్ని శాఖల సిబ్బంది స్పందించగనికి సీపీఆర్, ఏఈడి శిక్షణ ఇవ్వడం వలన ఎంతో మంది విలువైన ప్రాణాలు కాపాడవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, జిల్లా కలెక్టర్ (జిల్లా మేజిస్ట్రేట్) పమేలా సత్పతి, అదనపు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా కే మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, యంపిపిలు, కల్లెక్టరేట్ సిబ్బంది, వైద్య అధికారు, పోలీసు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించని పాలకులు

నవతెలంగాణ - భువనగిరి



భువనగిరి పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు పరిష్కరించడంలేదని సమస్య డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం హాత్ సే హాత్ జోడు యాత్ర 4వరోజు కు చేరుకుంది. పట్టణంలో పహాడి నగర్ బంజారాహిల్స్ 31 వ వార్డు నుంచి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసుకుంట్లసత్యనారాయణ తంగళ్ళపల్లి రవికుమార్ పోతున్ ప్రమోద్ కుమార్, ఎండి.మాజార్, ఎండి.ఆవేస్, ఆబిద్ అలీ ,ఎండి.సలావుద్దీన్ మాటూరి అచ్చాలు వినయ్ వెంకన్న నాయక్, అఫ్జల్, చోటే బాయ్ నవీన్ నాయక్ ఎండి.అఫ్రోజ్ ఎండి.ఫయాజ్ ప్రవీణ్, తరుణ్ , సోహెల్ పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ, జమదగ్ని కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలోని రెడ్డిగూడెం వద్ద కాలనీవాసులు నాలుగు రోజుల నుండి భక్తుల సమక్షంలో శ్రీ జమదగ్ని, రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. బోనాల నైవేద్యం సమర్పించారు. నిర్వాహకులు కట్కూరు లక్ష్మీ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగ, సోమవారం 16 పండగ నిర్వహించారు.ఈ సందర్భంగా పంబాల పంతులు రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కట్కూరి లక్ష్మీ నరేందర్ రెడ్డి, మోర్తాల భాస్కర్ రెడ్డి, మల్రెడ్డి సాంబిరెడ్డి, మల్రెడ్డి వెంకటరెడ్డి, క్రిష్టిపాటి పెద్ద నరసింహారెడ్డి, కిష్టిపాటి జగన్మోహన్ రెడ్డి, శీలం నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.



ఆదరిస్తేనే ప్రజల కష్టాలు కనుమరుగు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తే వారి కష్టాలు కనుమరుగవుతాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రమేశ్‌రెడ్డి అన్నారు.హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మండలంలో మూడవరోజు దుబ్బతండా, లాల్‌సింగ్ తండా, మహ్మదాపురం గ్రామాల్లో కొనసాగింది.ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ 9 ఏండ్ల పాలనలో అప్పుల పాలు చేశారని విమర్శించారు.రాష్ట్రంలో కొత్త పెన్షన్లు లేవని, రేషన్‌కార్డులు రావని ఇదేం విడ్డూరంగా ఉందన్నారు.రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి రైతుల ఓట్లు వేసుకొని మోటార్లకు ఉన్న స్టార్టర్లను తీసి రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు.డిసెంబర్ నెలలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గద్దల నాగరాజు, కొండేటి పవన్, మాజీ ఎంపీటీసీ యాట ఉపేందర్, నాయకులు కుందూరు వెంకటరెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, స్వామి నాయుడు, నునావత్ సైదులు, ఫరూక్, గోపాలరెడ్డి, దేవేందర్, సైదులు, లక్ష్మయ్య, ప్రసాద్, లక్ష్మీనారాయణ, ప్రవీన్, ఉప్పలయ్య, లక్ష్మయ్య, భాస్కర్, సైదా, శంకర్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన 'టెన్త్' ప్రశ్నాపత్రాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

2023 ఏప్రిల్ 3 నుండి నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సెట్-1 పరీక్షపత్రాలు సోమవారం పోలీస్‌స్టేషన్‌కు చేరాయని ఎంఈఓ బోయిని లింగయ్య తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మండల కేంద్రంలో మొత్తం నాలుగు పరీక్షాకేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు.మొత్తం ఈ పరీక్షలకు 710 మంది విద్యార్థులు హాజరుకానున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై డానియల్‌కుమార్,పోలీస్ సిబ్బంది, చీఫ్ సూపరిం టెండెంట్లు,డిపార్టుమెంట్ ఆఫీసర్లు కొండగడుపుల యాకయ్య,ప్రభాకర్, శ్రావణ్,శ్రీనివాస్,భాస్కర్,వెంకట్‌రెడ్డి, సహదేవ్ పాల్గొన్నారు.

ప్రశ్నాపత్రాల లీకేజీపై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీపై సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు.సోమవారం మండలకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, మండలఅధ్యక్షుడు గాజుల మహేందర్,మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మ, నాయకులు మేడబోయిన యాదగిరి,భూతం సాగర్,శంకర్,జమ్ము రమేష్, బంగారు రాజు ,.కడియం సోమన్న. కత్తుల నరేష్,సందీప్, నవీన్ బొంకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మండలపరిధిలోని ఆరెగూడెం గ్రామంలోని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఆవుదొడ్డి గంగయ్య (80) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందారు.ఆయన భౌతికకాయానికి జెడ్పీటీసీ జీడిభిక్షం,వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌నాయుడు పూలమాలవేసి నివాళులర్పించరు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి, మండలయూత్ అధ్యక్షులు ముదిరెడ్డి సంతోష్‌రెడ్డి, సర్పంచ్ పులగం స్వాతిరాఘవరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఆవుదొడ్డి మహేష్,నాయకులు చిరంజీవి, శ్రీశైలం, రామలింగయ్య, లింగయ్య, వెంకన్న, కృష్ణయ్య, సింహాద్రి, భాస్కరు,నర్సయ్య,శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ అన్నారు.సోమవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో మా కొలువులు మాకు కావాలి అంటూ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజుయశ్వంత్, ఓబీసీఅధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు కోరుగంటి పురుషోత్తం, వెలువోలుచిట్టిబాబు, దేవరశెట్టిసత్యనారాయణ ,గాదరిపుల్లారావు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటిప్రమీల తదితరులు పాల్గొన్నారు.

దశదిన కార్యక్రమంలో ఎంపీపీ, బీఆర్‌ఎస్ నాయకులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బీఅర్‌ఎస్ సీనియర్ నాయకులు ఖమ్మంపాటి లింగయ్య ఇటీవల మరణించగా ఆయన దశదిన కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్య మండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి,ఎంపీపీ నెమ్మాది భిక్షంతో కలిసి హాజరై నివాళు లర్పించారు.అనంతరం మహ్మదాపురం సర్పంచ్ కొండేటి రజిని మామ చిలకయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయనకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మండలఅధ్యక్షులు దొంగరి యుగంధర్, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ షేక్ షరీఫుద్దీన్, నాయకులు కొండ జానకిరాములు, రమేష్, పొదిల నాగార్జున, జనార్ధనరెడ్డి, మిర్యాల వెంకన్న, దంతాల వెంకన్న, మీసాల లింగయ్య, రమేష్, నాగరాజు, నాగు తదితరులు పాల్గొన్నారు.

రూ.28 లక్షలతో డ్రయినేజీ పూడికతీత పనులు

నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న వర్షాకాలం దృష్ట్యా రూ.28 లక్షలతో పట్టణంలోని పెద్దమురికి కాలువలలో పేర్కొన్న సిల్ట్‌ను తొలిగించే కార్యక్రమాన్ని చేపట్టామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. సోమవారం స్థానిక 33వ వార్డులోని 60 ఫీట్‌రోడ్డులో పూడికతీత పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. గతంలో వర్షాకాలం వచ్చిందంటే పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి నీరొచ్చి చేరేదన్నారు.ఆ సమస్య తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సూచనలు,సలహాల మేరకు ముందస్తు నిధులు కేటాయించి పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో 33వ కౌన్సిలర్ కొండపల్లి భద్రమ్మ సాగర్‌రెడ్డి,మున్సిపల్ ఈఈ జీకేడీ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్లశ్రీనివాస్,బీఆర్‌ఎస్ నాయకులు భిక్షంరెడ్డి, మీలావంశీ, వాంకుడోతు



పద్మ,నాగులవాసు తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీక్ బాధ్యులను శిక్షించాలని ధర్నా

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పేపర్ లీక్ బాధ్యులను కఠినంగా శిక్షించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం నియోజకవర్గ కేంద్రంలో స్థానిక బస్టాండ్ సమీపంలో నిరసన దీక్ష చేపట్టి, అనంతరం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏటీ కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, కేతావత్ లాలునాయక్, డాక్టర్ కళ్యాణ్‌నాయక్, వివిధ మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నాగయ్య ముదిరాజ్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

తెలంగాణ ముదిరాజ్ మహాసభ విస్తృతస్థాయి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికలలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పిడగం నాగయ్య ముదిరాజ్‌ని తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ నియమించారు. ఈ సందర్భంగా పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నన్ను నియమించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్, నిడమనూరు మార్కెట్ వైస్ చైర్మెన్ మెరుగు రామలింగయ్య ముదిరాజ్, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు నాశబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేసీఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని బీజేపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీలో జరిగిన పేపర్ లికేజీపై బీజేపి ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లీకేజీ బాద్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, పురుషోత్తం, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి వెంకట్‌రెడ్డి, చిలుకూరి శ్యామ్, బంటు గిరి, సత్యప్రసాద్, బంటు సైదులు, కొండేటి సరిత, సీతారామ్‌రెడ్డి, ఆశాలత, యాదమ్మ, రామచంద్రరెడ్డి, మదన్ మోహన్, వెంకట్‌రెడ్డి, శ్యామ్, లక్ష్మణ్ సింగ్, లచ్చిరెడ్డి, జానకిరామ్‌రెడ్డి, సంబమూర్తి, విద్యాసాగర్, కొప్పుల బిక్షం పాల్గొన్నారు.



ఆరోగ్యకేంద్రంలో పండ్లు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా బీజేపీ చిట్యాల పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను ఆధ్వర్యంలో చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేపూరి రవీందర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, లీగల్ సెల్ జిల్లా నాయకులు గుండాల నరేష్, రావుల వెంకన్న, నాయకులు ,పల్లపు దుర్గ య్య, పల్లపు రాజశేఖర్, దండ్ల రాజు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు సూర్యాపేట జిల్లా ఉపాధికల్పన కార్యాలయం అధ్వర్యంలో ప్రయివేట్ కంపెనీల ద్వారా మినీజాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్.మాధవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అర్బన్ సిటీ డెవలపర్స్ ప్రయివేట్‌కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ 400 ఖాళీలు ఉన్నాయన్నారు. జీతం నెలకు రూ.15,000 ఇన్సెంటివేస్, టీఏ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు.ఈ పోస్టుకు ఎస్ఎస్‌సీ నుండి డిగ్రీ వరకు చదివి, వయస్సు 18 నుండి 30 ఏండ్లు కలిగిన వారు అర్హులన్నారు.వీవింగ్స్ మ్యాన్ పవర్ సొల్యూషన్స్ యందు వేర్‌హౌస్ అసోసియేట్ 25 ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. జీతం రూ.16,000 నుండి రూ.18,500 వరకు ఇన్సెంటివేస్ ఇవ్వనున్నట్టు తెలిపారు.ఈ పోస్టుకు ఎస్సెస్సీ నుండి పీజీ చదివిన వారు అర్హులని పేర్కొన్నారు.ఈ పోస్టులకు ఒరిజనల్ సర్టిఫికేట్స్, ఒక జీరాక్స్‌కాపీ, ఒక పాస్‌ఫొటోతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, రూమ్ నెం:23, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయంలో హాజరుకాగలరని పేర్కొన్నారు.ఇతర వివరాలకు ఈ కింది ఫోన్ నెంబర్లు అర్బన్ సిటీ డెవలపర్స్ హెచ్‌ఆర్ మేనేజర్ 9573381973 వీవింగ్స్ మ్యాన్ పవర్ సొల్యూషన్స్ హెచ్‌ఆర్ మేనేజర్ 9848275443. సుషిర ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ హెచ్‌ఆర్ మేనేజర్ 9390393669 సంప్రదించాలన్నారు.

25వ జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోతె

ఈనెల 25న కోదాడకు రానున్న జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమ వారం ఆయన జనచైతన్య యాత్రకు సంబం ధించిన పోస్టర్‌ను ఆవిష్క రించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అమిశాల నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షలాది కోట్లు కట్టబెడుతూ ప్రజలపై మోయరాన్ని భారాలు మోపుతుందన్నారు.ఈ 25న కోదాడ, హుజూర్‌నగర్ పట్టణంలో భారీ బహిరంగసభ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు,కిన్నెరపోతయ్య, నాయకులు గిద్దె రాజేష్, దోసపాటి శ్రీను, నవిలా వెంకన్న,నాగమ్మ పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి టీఎస్పీఎస్సీ కార్యదర్శి, చైర్మెన్లు వెంటనే రాజీనామా చేసి, ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ మండలపరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్‌లో పీవైఎల్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య, సంతోష్,ఉమేష్‌బాబు, సిద్ధు, పవన్, వెంకటేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ :టీఎస్పీఎస్సీ పరీక్ష పేపర్ల లీకేజీకి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఆర్డీఓ వెంకరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముసుగుల చంద్రారెడ్డి, నాయకులు కోటిరెడ్డి, మఠంపల్లి మండలఅధ్యక్షుడు దుండిగలఎల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రామరాజు, గుండాగోపి, మంద వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు, చిత్తలూరి సోమయ్య, గోపాల్, నరేష్, బాలునాయక్ పాల్గొన్నారు.

ఘనంగా ఉమామహేశ్వర స్వామి రుద్రాభిషేకం

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని ఉంద్రుగొండ ప్రకృతి సౌందర్యాల నడుమ కొలువైయున్న ఉమామహేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పాల్గొన్న మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి శ్రీమాన్ మనోహరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు,ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దుపహాడ్ గ్రామంలో గడ్డివాము దగ్ధం అయిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన అర్తి శ్రీనివాస్ కోటమ్మలకు చెందిన గడ్డివాము ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మంటలు చెలరేగగా ఫైరింజన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైరింజన్ వచ్చే లోపు గడ్డి పూర్తిగా కాలిపోయింది.ఈ ఘటనలో సుమారు రూ.50 వేల వరకు నష్టం వాటిల్లింది.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

•డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్



నవతెలంగాణ- రామన్నపేట

విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్‌ల వర్ధంతి సందర్భంగా నిర్వహించే రక్తదాన శిబిరంలో యువత పాల్గొని రక్తదానం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించి రక్తదాన శిబిరం కరపత్రాన్ని సోమవారం మండల కేంద్రంలో విడుదల చేశారు.రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మెట్టు శ్రవణ్, మండల నాయకులు ఏభూషి రవి, శానగొండ వెంకటేశ్వర్లు, అప్పం సురేందర్, నాగటి మహేష్, జెల్లెల మల్లేశం, పరమేష్, పుట్టల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ అక్రమాలపై గవర్నర్‌కు లేఖలు

నవతెలంగాణ-రాజాపేట

గ్రూప్ -1 ,వివిధ ఉద్యోగాలకు సంబంధించిన పేపర్ లీకేజీ వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర్య రాజన్‌కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రాజపేట మండల కేంద్రం నుండి లేఖలు పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ ,ఎన్ఆర్ఎన్ ఫౌండర్ ఎర్ర గోకుల నాగార్జున, కోయ అమరనాథ్, పిండి కూర వెంకటేష్, మోటె కుమార్, కోయ బాబు, దొబ్బల గణేష్, చెరుకు కరుణాకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

చిత్తాపురం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని చిత్తపురంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా పీసరి వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా కొంతం ఎల్ల గౌడ్, నలబోలు భిక్షపతి,ప్రధాన కార్యదర్శిగా చిన్నం స్వామి, మరికొంత మందికి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్న సందర్భముగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి,సామ రాం రెడ్డి, అరూర్ నర్సింహ, కాసుల వెంకన్న,కందాడి సోమిరెడ్డి,పల్లెర్ల సుధాకర్,సలిగంజి భిక్షపతి,మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

'క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య'

నవతెలంగాణ -ఆలేరుటౌన్

హైదరాబాద్ పీర్జాదిగూడలోని ఆదివారం క్యూ న్యూస్ కార్యాలయంపై దుండుగల దాడి హేయమైన చర్యాని భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, సుధా గాని ఫౌండేషన్ చైర్మన్ సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. దాడిని ఖండిస్తూ పీర్జీదిగూడ లోని క్యూ న్యూస్ కార్యాలయాన్ని సందర్శించి, తీన్మార్ మల్లన్న ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెగ్గర్ల అనంద్ , ఐన్యూస్ నర్సింహ్మా , రణమల్ల మధుకర్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

సంఘమిత్ర ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

సంఘమిత్ర సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రానికి చెందిన 24 మందికి, పట్టణం నుండి, సికింద్రాబాద్ లోని పుష్పగిరి కంటి హాస్పటలో చేర్పించి 24 మందికి పరీక్షలు చేసిన అనంతరం 22 మందికి సంస్థ అధ్యక్షులు బొట్ల సంపత్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి చస్త్రా చికిత్స నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించిన వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.

దశదినకర్మకు హాజరైన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆంధ్రజ్యోతి మాజీ బ్యూరో రిపోర్టర్ గుజ్జల కృష్ణారెడ్డి సతీమణి విజయ ఇటీవల మరణించగా వారి దశదినకర్మకు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆలేరు జడ్పిటిసి కుడుదుల నాగేష్ ,మోట కొండూరు జెడ్పిటిసి పల్ల వెంకటరెడ్డి ,నాయకులు వెంకటాచారి, సింగిరెడ్డి నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుక్ కీపర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండలంలోని లచ్చుమ్మ గూడెం గ్రామానికి చెందిన బుక్ కీపర్ ప్రభుత్వం నుంచి మంజూరైన రుణాలకు మహిళా సంఘం సభ్యుల వద్ద డబ్బులు వసూలు చేస్తుందని ఆరోపిస్తూ శ్రీ మహాలక్ష్మి మహిళా సంఘం సభ్యురాలు డి.భానుమతి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. శ్రీ మహాలక్ష్మి మహిళా సంఘం లో పది మంది సభ్యులు ఉండగా కేవలం ఒకరు మాత్రమే ఫిర్యాదు చేయడంతో బుక్‌కీపర్ కి మహిళా సంఘం సభ్యురాలికి మధ్య వ్యక్తిగత వివాదాలు ఏమైనా ఉండొచ్చని పలువురు అనుమానిస్తున్నారు.

తనకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు ఏపీఎం జి యాదయ్య

బుక్కు కీపర్ డబ్బులు తీసుకుంటుంది అనే విషయంపై తనకు ఎలాంటి ఫిర్యాదు చేయకుండా నేరుగా కలెక్టర్ వద్దకు వెళ్లారు. జిల్లా అధికారులు తనను ఫోన్ చేశారు. పై అధికారుల ఆదేశం మేరకు పూర్తిగా విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

యాదగిరి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

సీపీఐ సీనియర్ నాయకులు స్వర్గీయ అయిలి యాదగిరి సేవలు ప్రశంసనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పళ్ళ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన ఆయిల్ సత్తయ్య తండ్రి అయిలీ యాదగిరి దశదిన కర్మ సందర్భంగా ఆయన హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, చెక్క వెంకటేష్,కార్యకర్తలు ఉన్నారు.

మిషన్ భగీరథ కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

మిషన్ భగీరథలో ఏండేండ్లుగా పనిచేస్తున్న కార్మికులకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం రోజున మెఘా కాంట్రాక్ట్ ఆఫీసులో మేనేజర్ సత్యనారాయణకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఈఎస్ఐ, బోనస్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మికులకు ఫోన్ బిల్లులు, పెట్రోల్ అలవెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సిహెచ్ శ్రీను, వర్కింగ్ ప్రసిడెంట్ సిహెచ్ మల్లేశం, ఉగ్గి బాలరాజు, జంగయ్య, ఉపేందర్, సంపత్ కునార్, మైసయ్య, వి జంగయ్య, రవి, వెంకటేశం, కృష్ణ, చంద్రమౌళి, నరేంద్ర ప్రసాద్, చింటు, ఎం జంగయ్య,



పట్నాయక్, లింగస్వామి, రాములు, రాకేశ్, నవీన్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీశంభు లింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ- రామన్నపేట



మండలంలోని వెల్లంకి శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా గాయత్రీ ధారణ, జీలకర్ర బెల్లం, కన్యాదానం తలంబ్రాలు పోసే ఘట్టాలను నిర్వహించారు. మహిళలు ఒడిబియ్యం సమర్పించగా, 1993 -94 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు మహాప్రసాద అన్నదానము కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ పట్టు వస్త్రాలను, బంగారు బాషింగాలను ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి సమర్పించారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ రవ్వ అనసూయ, ఆలయ చైర్మన్ వనం సత్తయ్య మాజీ సర్పంచులు పున్న నరసింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కనుతాల శశిధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మొగిలి లింగయ్య, సహాయ కార్యదర్శి తాటిపాముల స్వామి, కోశాధికారి ఠాగూర్ బలరాం సింగ్, సభ్యులు వనం నరసింహ, గంజి రంగయ్య, రావీటి సతీష్, దేప శ్రీనివాసరెడ్డి, బర్ల బాబురావు, అవనిగంటి మల్లేశం, జువ్వ గోని మధు, దేవరకొండ ఉపేంద్ర చారి, గోధుమల సోమయ్య, ఈడెం రాధా శ్రీనివాస్, దాతలు పిల్లలమర్రి వినయ్, తూడి మురళీధర్, ఈ పూరి శ్రీనివాస్, ఎడ్ల నరేందర్ రెడ్డి, వనం వెంకటేశం, దేప శ్రీనివాసరెడ్డి, రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌస్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ -భువనగిరి రూరల్



జిల్లాలోని భువనగిరి మండలం గౌస్ నగర్ గ్రామంలో మాస శివరాత్రి సందర్భంగా పంచతనయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ యూత్ మాజీ అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా శివాలయంలో శివరాత్రి సందర్భంగా శివమాలలు ధరించి, శివాలయంలో యజ్ఞ, హెూమాలు, కళ్యాణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత నల్లమాసు ప్రశాంతి, ఉపేందర్ గౌడ్ , వారి తల్లిదండ్రులు , నల్లమాసు (రుక్కి) లక్ష్మి మల్లేశం గౌడ్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం పట్టు వస్త్రాలను వేలం పాట నిర్వహించారు. అనంతరం శివ స్వాముల బృందం ఆధ్వర్యంలో అన్నదాత రుక్కి ఉపేందర్ గౌడ్ కి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చీర్క మల్లారెడ్డి, శివ స్వాముల బృందంలోని సభ్యులు నల్ల మాస బాలరాజు, భూషబోయిన నరసింహ యాదవ్, రాగిరి బాలరాజు గౌడ్, నల్ల మాస ప్రసాద్ గౌడ్, బల్గూరి యాదిరెడ్డి, నల్ల మాస కుమార్ గౌడ్, భూష బోయిన మహేష్ యాదవ్, గుండు ఉపేందర్ రెడ్డి, గడసందుల రవీందర్, మధుకర్ రెడ్డి, మధు, మహిళలు అండాలు, సంతోష, రాజమ్మ బాలమ్మ గౌరమ్మ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో భరత్ నగర్‌కి చెందిన వెంగల్దాసు స్వరూప, భోగ శివకుమార్ నానమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందగా బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ ఐలయ్య ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 50 కిలోల చొప్పున ఇరువురి కుటుంబాలకు కాంగ్రెస్ పట్టణ మహిళా కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, కల్వకుంట్ల లోకేష్, ద్వారపు శంకర్ , మధు, నవీన్, భాస్కర్, సాయి, శివకుమార్‌పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మామిడ్ల స్రవంతి, బండపల్లి చంద్రమ్మ ,బెదర బోయిన సోములు, కోటగిరి నరసింహులు కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సోమవారం పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు .ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన సింధు కళాకారుడు పిల్లుట్ల శంకరమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బిర్లా ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి ,గ్రామ శాఖ అధ్యక్షుడు బంద్రు జాంగిర్, సీనియర్ నాయకులు కందడి ప్రకాష్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా ఝాన్సీ

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని ఇక్కుర్తి గ్రామానికి చెందిన బోయిని ఝాన్సీ ని ముదిరాజు మహా సంఘం జిల్లా అధ్యక్షురాలిగా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ వారికి నియమక పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ సంఘం బలోపే దానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు , కార్యదర్శులు పల్లెపాటి బాలయ్య ,సాదు విజయ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ,నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని అనంతారం గ్రామ వాత్సల్య కాలేజీలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ పాపారావు నేతృత్వంలో టీబీ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 మార్చి 2023 టీబీ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి వైద్యాధికారి డాక్టర్ యామిని శృతి ,సూపర్వైజర్లు వెంకటరెడ్డి, గిరి,నటెష్, సురేష్, వసుద, కళాశాల యాజమాన్యం నవీన్ ,ప్రిన్సిపల్ సురేష్ పాల్గొన్నారు.

హనుమాపురం గ్రామ మత్స్య పారిశ్రామిక సొసైటీ ఏర్పాటు

నవతెలంగాణ -భువనగిరి రూరల్

నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని జిల్లాలో మత్స్య సొసైటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం.రాజారాం తెలిపారు. సోమవారం అయన సంఘం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగపూరి కొండల్, ఉపాధ్యక్షులు పిట్టల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు పండుగ సురేష్, పిట్టల పరమేష్, కొన్య ఆంజనేయులు, మేడబోయిన సత్యనారాయణ, నాగపురి దేవేందర్, నాగపూరి సత్యనారాయణ, నాగపురి, పిట్టల శ్రీనివాస్, కొండల్, సాయి, రాజశేఖర్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

గుంతలుపూడ్చిన అధికారులు

-నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ -బొమ్మలరామారం

బొమ్మలరామారం నుండి చీకటి మామిడి వెళ్లే దారిలో పెద్ద గుంత ఏర్పడిందని నవతెలంగాణలో ప్రచురించిన గుంతలు పూడ్చండి సారూ.. కథనానికి అధికారులు స్పందించారు. అధికారులు స్పందించి మరమ్మతులు నిర్వహించారు.గుంతలు సమస్య పరిష్కరించినందుకు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

అధిక దిగుబడినిచ్చే రీసెర్చ్ వరి వంగడాలని ఎంచుకోవాలి

నవతెలంగాణ-వేములపల్లి

రైతులు అధిక దిగుబడులను ఇచ్చే రీసెర్చ్ వరి వంగడాలను ఎంచుకోవాలని జీనెక్స్ వరి విత్తనాల కంపెనీ ఆర్ఎం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఆ కంపెనీ విత్తనాలతో నాటిన వరి పొలాలన్ని రైతులతో సందర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసిరకం విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జీనెక్స్ కంపెనీకి సంబంధించిన చిట్టి పొట్టి సన్న రకం విత్తనాలను నాటిన రైతులు అధిక దిగుబడులు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ కొండూరు రమేష్, డీలర్లు, రైతులు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్, గోపి, రాజశేఖర్, శ్రీకాంత్, సతీష్, వెంకటరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరి చేలనుపరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-దామరచర్ల

అడవిదేవులపల్లి మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జీ.అర్చన, ఏఈఓ రావుల నరేష్‌తో కలిసి వరిపంట పొలాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో వచ్చే సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వామినాయక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండలంలోని కొత్తనందికొండ గ్రామములో సోమవారం మండల వ్యవసాయ అధికారి జీ.అర్చన, ఏఈఓ రావుల నరేష్‌తో కలిసి వరి పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరిలో వచ్చే సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వామినాయక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-దేవరకొండ



వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ఈఎన్‌సీ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామానికి, ఆవాసానికి మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మెన్లు, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ నిరసిస్తూ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సోమవారం నిరుద్యోగులకు అండగా నిర్వహించిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుధర్‌రెడ్డి, సిరాజ్ ఖాన్, యూనుస్, కిన్నెర హరికృష్ణ, పాపానాయక్, లోకసాని శ్రీధర్‌రెడ్డి, కుర్రా రామ్ సింగ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్న పత్రం లీకుల వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దామరచర్లలో విద్యార్థులు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరన్న, అజయ్, రంగా, శివమణి, శివ, రాజుబ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కడియం రాజు మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఏబీవీపీ జాతీయ మాజీ కార్యదర్శి కడియం రాజు(42) గుండెపోటుతో సోమవారం మిర్యాలగూడలో మృతి చెందారు. ఉగాది పండుగ కోసం భార్య సాగరికతో కలిసి రెండు రోజుల క్రితం మండల పరిధిలోని స్వగ్రామం కొత్త గూడెం వచ్చారు. గతంలో గుండె చికిత్స పొందిన రాజుకి సోమవారం మరో సారి గుండె నొప్పి రాగా పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా మృతి చెందారు. రాజు మృతి పట్ల బీజేపీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

సాయిలు మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ఢిల్లీ సాయిలు యాదవ్ మృతి చెందారు. సోమవారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నయ్య, బెల్లి యాదగిరి, బెల్లి జనార్ధన్, యాదగిరి, లక్ష్మయ్య వెంకన్న, ఎండీ.యూసుఫ్, మాచర్ల శేఖర్, పందిరి సతీష్, గణేష్, మధు, సత్తయ్య, వీరయ్య పాల్గొన్నారు.

కేటీఆర్‌ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

టీఎస్ పీఎస్సీ పరీక్ష పేపర్ లీకేజీలో బాధ్యులైన వారిని వెంటనే విధులు నుండి తొలగించి మంత్రి కేటీఆర్‌ను మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మెయిన్ సెంటర్‌లో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, జిల్లా నాయకురాలు ఐత గోని అనిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, అసెంబ్లీ కో కన్వీనర్ మండూరీ ప్రభాకర్, పట్టణ, అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్,మండల అధ్యక్షులు యణాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అంధకారంలో పాల్తితండ

- గాలి వానకు విరిగిన విద్యుత్ స్తంభాలు
- మూడు రోజులుగా కరెంట్ బంధు
- తాగునీటికి అవస్థలు పడుతున్న ప్రజలు
- సర్పంచికి చెప్పిన పట్టించుకోని వైనం

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం పాల్తితండ గ్రామంలో గత మూడు రోజులుగా కురుస్తున్న గాలి వానకు గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దాంతో మూడు రోజులుగా తండా అంధకారంలో మగ్గుతుంది. ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం, సర్పంచ్ అలసత్వం కారణంగా గ్రామంలో కరెంటు, తాగునీళ్ల లేక అల్లాడుతున్నారు గ్రామస్తులు. కరెంటు అధికారులకు ఫోన్లు చేస్తే ఎవరు కూడా రెస్పాన్స్ కావటం లేదు. స్థానిక సర్పంచికి, ఎమ్మెల్యేకి ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయట్లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా కరెంటు లేకపోవడంతో తాగు నీళ్ల లేక చేతిపంపుల నీళ్లు తాగుతున్నామని, అవి వాసన వస్తున్నాయని, అవి కనీసం వాడు కునేందుకు కూడా ఉపయోగంగా లేవని మహిళలు ఆరోపిస్తున్నారు. దోమలు, తేళ్లు, విషపురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని, బయటికి వెల్లామంటే భయం భయంగా వెళుతున్నామని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సర్పంచ్, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి కరెంటు సరఫరా చేయాలని తండా వాసులు కోరుతున్నారు.

ఏప్రిల్ 14 నుండి సీపీఐ ప్రచార జాతలు

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటు, మతోన్మాదం ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి చెప్పట్టే ప్రచార జాతలను, పాదయాత్రలు జయప్రదం చేయాలని ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఆర్థిక అసమానతలను పెంచి పోషిస్తూ రాజ్యాంగ, లౌకిక, సామాజిక విధ్వంసాన్ని సృష్టిస్తూ దేశంలో ఫాసిస్టు పరిపాలన సాగిస్తున్న బీజేపీ వ్యతిరేకంగా ఏప్రిల్ 14 నుండి దేశవ్యాప్తంగా బీజేపీ హటావో దేశ్ కి బచావో నినాదంతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలోసీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, పల్లా నర్సింహారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, బి వెంకటరమణ, పబ్బు వీరస్వామి, అంజాచారి ,జి రామచంద్రన్, తీర్పారి వెంకటేశ్వర్లు, బోలుగూరి నరసింహ రమ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాష్ట్రంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని మాజీ శాసనసభ్యులు వేదాస్ వెంకయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో నిరుద్యోగ విద్యార్థులకు మద్దతుగా మాట్లాడారు. ఈ నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీ, గ్రూప్-1 ప్రిలిమ్స్‌తో పాటు మరో మూడు పరీక్షలు రద్దు చేయడంతో నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. పేపర్ లీక్‌కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం నిర్లక్ష్యానికి బాధ్యత వహిస్తూ కేటీఆర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మేడబోయిన నాగరాజ్ యాదవ్, ఎస్.కే. రఫీ, ఉపేందర్ రెడ్డి, వనమాల రమేష్ నేత, గుణ గంటి రాజు, రమేష్ గుప్తా, మహలింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడిన వెంకన్నను అరెస్టు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ

చండూర్ మండలం కస్తాల గ్రామపంచాయితీలో బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్న బొమ్మరబోయిన పుష్పలతను మానసికంగా వేధింపులకు గురిచేసిన 5 వ వార్డ్ మెంబర్ జోగు వెంకన్నను వెంటనే పదవి నుండి తొలగించి అరెస్టు చేయాలని తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి చిన్న పాక లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో ఎంతో క్రమశిక్షణతో పని చేస్తున్న ఒక మహిళ కార్మికురాలు పట్ల ప్రజాప్రతినిధిగా ఉన్న వెంకన్న అసభ్యంగా మాట్లాడుతూ నిత్యం వేధింపులకు గురి చేయడంతోటే మనస్థాపానికి గురైన పుష్పలత ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిందని ఈ సంఘటనపై విచారణ జరిపి వెంకన్న వార్డు మెంబర్ పదవి నుంచి బర్తరఫ్ చేసి వెంటనే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతపాక వినోద్ కుమార్ ఉన్నారు.

25న 651 సర్వేనెంబర్‌పై విచారణ

చిట్యాలటౌన్ : చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని సర్వేనెంబర్ 651 లోని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతోవై కాకుండా పట్టా సర్వే నెంబర్‌పై అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరిగాయని పలు ఆరోపణలు చేస్తూ ట్విట్టర్ ద్వారా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే సర్వేనెంబర్ 651పై రీసర్వే నిర్వహించాలని జేడీ సర్వేయర్ ఆఫ్ రికార్డ్స్ నుండి ఆదేశాలు వెలువడడంతో ఈనెల 25న సర్వేనెంబర్ 651 పై సర్వే చేసి హద్దులను నిర్ణయించనున్నట్లు తాసిల్దార్ జక్కుల శ్రీనివాస్ తెలిపారు.



ఫలితాల్లో మొదటి స్థానంలో ఉండాలి

- కొంపెల్లి పాఠశాలకు డెస్క్ బెంచీల అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు డ్యూయల్ డిస్క్ బెంచీలను అందజేసేందుకు దాతలుగా అదే గ్రామానికి చెందిన జీవీ. రావు, వక్కంటి నవీన్ అందజేయడంతో సోమవారం బెంచులను ప్రారంభించి దాతలను గ్రామ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ , పాఠశాల చైర్మన్ జీడిమడ్ల యాదయ్య ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల బలబైతం కోసం ఎంతగానో కృషి చేస్తున్న దాతల పేరు నిలిపేందుకు పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని మొదటి స్థానంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మక్కెన జయమ్మ , మాజీ ఉపసర్పంచ్ వడ్లమూడి హనుమయ్య , గ్రామ ప్రజలు మక్కెన అప్పారావు ఆ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-దేవరకొండ

బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో పంచాంగాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ పురోహితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర శర్మ, వైద్యుల కృష్ణమూర్తి, రవి ప్రసాద్ ,సురభి కృష్ణమూర్తి శర్మ, అజయ్ శర్మ, చంద్రశేఖర్ శర్మ, కురుమేటి వంశీకృష్ణ శర్మ, శ్రీనివాస్ శర్మ ,గిరిధర్ రావు, వెంకటేశ్వర్లు, గణేష్ శర్మ, ఏడుపుల గోవిందు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ

నవతెలంగాణ-నకిరేకల్

ఉగాది పండుగను పురస్కరించుకొని ఈ నెల 22న పట్టణంలోని స్థానిక మెయిన్ సెంటర్లో జెవివి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ చేయనున్నట్లు ఆ వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని గోరంట్ల పల్లి గ్రామానికి చెందిన కుంచం నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం పాలెం గ్రామానికి చెందిన బెల్లి సాయిలు మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ దాసరి వీరార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పీడీఎస్ బియ్యం నిల్వలపై పోలీసుల దాడి

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండల పరిధిలోని కనేకల్ గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిలువ ఉన్న గృహంపై సోమవారం రోజు మాడులపల్లి ఎస్సై కైగూరి నరేష్, ఏఎస్ఐ బండి గిరి తన సిబ్బందితో దాడి చేసి నిలువ ఉన్న బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని గృహంలో నిలువ ఉంచిన విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో వెళ్లి దాడి చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. స్వాధీనపరచుకున్న పిడిఎఫ్ బియ్యం సుమారు ఎనబై బస్తాలు, నలబై క్వింటాళ్ల డెబ్బై కేజీలు ఉన్నట్లుగా తెలిపారు. అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్న కన్నేకల గ్రామ వాస్తవ్యుడు నల్ల రాజేష్ తండ్రి దామోదర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లుగా తెలిపారు.

పర్వేదులలో జోరుగా అభివృద్ధి పనులు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పర్వేదుల పంచాయతీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తు ప్రజలకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఎన్ఆర్జీఎస్ నిధుల నుంచి 10 లక్షలతో డ్రెయినేజీ పనులు పూర్తయ్యాయి, మరో 10 లక్షలతో 280 మీటర్ల సీసీ రోడ్ల పనులు శరవేగంగా నడుస్తున్నాయి. మొత్తం 20 లక్షల నిధులతో పర్వేదుల గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా తెలంగాణ ప్రభుత్వ హయాంలో సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. దీనితో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సర్పంచ్ దగ్గరవుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. రెండు సీసీ రోడ్ల నిర్మాణ చేపడుతున్నారు. గత మూడు రోజులుగా పనులు జోరుగా కొనసాగుతన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి, తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగానే పలు సీసీరోడ్డు అభివృద్ధి పనులు జోరందుకుంటున్నాయని సర్పంచ్ తెలిపారు.

'నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం'

నవతెలంగాణ-మునుగోడు

నిరుద్యోగ యువకుల జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రం లీకేజీపై ప్రభుత్వ వైఫల్యం వైఖరికి నిరసనగా మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్ లీకేజికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన నిరుద్యోగులకు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కన అప్పారావు, మండల పార్టీ కన్వీనర్ రావెల అంతోని, నాయకులు ఏర్పుల సుదర్శన్, కొలను వేణుగోపాల్ రెడ్డి, నెట్టు శ్రీకాంత్, పగడాల లింగయ్య, పొడపంగి సైదులు, పందుల రాములు, అడవయ్య, పందుల నరసింహ, ఆరోగ్యం, బొడ్డు రాములు, కొన జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

వడగండ్లతో దెబ్బతిన్న పొలాల పరిశీలన

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి, సుంకనపల్లి, పెద్ద కాపర్తి, వెలిమినేడు గ్రామాలలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంట పొలాలను సోమవారం వ్యవసాయ విస్తరణ అధికారి వీణ కుమారి, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతము వరి చేను గింజ పట్టే దశలో ఉండడం వల్ల వడగండ్ల వానకు వరిగింజలు చాలావరకు రాలిపోయి వరి పొలాల నీటిలో తేలి ఉండడం జరిగింది. పంటల నష్ట వివరాలను పైఅధికారులకు పంపనున్నట్టు తెలిపారు. అదికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, ఎంపీటీసీ మర్రి వెంకటేశం, మహేందర్‌రెడ్డి, బల్లుర్ స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణంకు విరాళం

నవతెలంగాణ-డిండి

మండలంలోని తుల్జాభవాని అమ్మవారి గుడి, ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి విరాళంగా లక్షా వెయ్యి రూపాయలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వద్త్య రమేష్‌నాయక్ సోమవారం అందచేశారు. అనంతరం తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తేజునాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, డిండి కాంగ్రెస్ పట్టణ నాయకులు మూడవత్ మల్లేష్ నాయక్, మైనారిటీ సెల్ నాయకులు పీర్ మహమ్మద్, బలుమూరి సాయి బాబా, ఖానాపూర్ మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ కుమారుడు నేనావత్ బాలాజీ నాయక్, లవుడ్య కాశిరాం, చాందు, గోపి, తిరుపతి, నాగేష్, ఆలయ కమిటీ సభ్యులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

'ట్రయల్ రన్ కాదు... టోటల్ వర్క్ పూర్తి చేయండి'

నార్కట్‌పల్లి : బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి తక్షణం 200 కోట్ల రూపాయలు కేటాయించకుండా, కేవలం ట్రయల్ రన్ వేసి, నీటిని కొద్దిగా పోయించి, ప్రాజెక్టు పని పూర్తయ్యిందని చెప్పి, రైతులను మోసం చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం సిద్ధమౌతోందని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. సోమవారం తహసిల్దార్ ఆఫీస్ ముందు జరిగిన రైతుల ధర్నాలో ఆయన మాట్లాడారు. ట్రయల్ రన్ కాదు.. టోటల్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ఈ ధర్నాలో రైతు నాయకులు సామ మాధవరెడ్డి, దొండ నరసింహయాదవ్, బింగి రాములుయాదవ్, దొండ లింగస్వామి యాదవ్, ఎన్నమళ్ళ పృథ్వీరాజ్, కప్పల రాకేష్‌గౌడ్, మేడి నరసింహ, జిల్లా నరేష్, మాగి మహేష్, నిమ్మనగోటి అంజయ్య, మంటిపల్లి స్వామియాదవ్, పంగ వెంకన్న, గుణ్ణం రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ

తిరుమలగిరిసాగర్ : మండలకేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలలో పదవతరగతి చదువుచున్న విద్యార్థినిలకు రంగుండ్ల ఆవాస గ్రామం పాశంవారిగూడెం గ్రామానికి చెందిన డొంకల సత్యనారాయణ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సహకారంతో, రంగుండ్ల గ్రామానికి చెందిన సామాజిక సేవకులు సందీప్ దేవరకొండ ఆధ్వర్యంలో ఎగ్జాం కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సందీప్ దేవరకొండ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి జి.శ్వేత, ఇంచార్జి మేడం షకీల్ సుల్తానా, ఉపాధ్యాయులు హిమబిందు, కృష్ణవేణి, పుష్పలత, విమల, బుయోలా రాణి, మీనా తదితరులు పాల్గొన్నారు.

లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి..

- 26 నుంచి మిర్యాలగూడలో జూడో యాత్ర
- విలేకరుల సమావేశంలో మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పేపర్ లీకేజీ పై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక రాజీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. లీకేజీలో బాధ్యులు ఎవరైనా కఠినంగా శిక్షించాలని కోరారు. నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. మిర్యాలగూడ నియోజవర్గంలో వర్గ విభేదాలు వీడాలని సూచించానని అందరూ కలిసి పనిచేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ఐక్యతతో చేపట్టాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వివాదంలో పెట్టుకున్న కేసులు ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా కార్యకర్తల సస్పెన్షన్ వేటు ఎత్తివేసినట్లు ప్రకటించారు. ఈనెల 26 నుంచి మిర్యాలగూడ నియోజవర్గంలో హాత్ సే హాత్ జొడో యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అందరూ కలిసి ఈ యాత్ర చేస్తారని చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరైనా ఆయన గెలుపుకు అందరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, అర్జున్, కాంతా రెడ్డి, ఏంఏ సలీం, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు నకిలీ నక్సలైట్‌లు అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మావోయిస్టుల పేరుతో డబ్బులు వసూలు చేసేందుకు ప్లాన్ చేసిన ఇద్దరు నకిలీ నక్సలైట్లను సోమవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం..గతంలో జనశక్తి తీవ్రవాద పార్టీకి కొరియర్‌గా పనిచేసిన జగిత్యాలకి చెందిన తిప్పిరెడ్డి సుదర్శన్‌రెడ్డి మరో వ్యక్తి సుంచు మల్లేష్‌తో కలిసి మావోయిస్టుల పేరుతో డబ్బులు వసూలు చేద్దామని ప్లాన్ చేశారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్‌కు సుదర్శన్‌రెడ్డి ఫోన్ చేసి మావోయిస్టు పార్టీ దళ సభ్యుడిని అని తనకు రూ.5 లక్షల చందా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి భయపడిన శ్రీనివాస్ ఈ నెల 18న ఫోన్ పే ద్వారా పదివేల రూపాయలు ఇచ్చాడు. మిగిలిన డబ్బులు ఇవ్వకపోతే శ్రీనివాస్ కుటుంబాన్ని చంపుతానని బెదిరించాడు. దీంతో గౌరు శ్రీనివాస్ పోలీసులను ఆశ్రయించగా.... వారి సూచన మేరకు మిర్యాలగూడ రైల్వే స్టేషన్ దగ్గరకి వస్తే డబ్బులు ఇస్తామని సమాచారం ఇచ్చారు. మిగిలిన డబ్బులు తీసుకునేందుకు సోమవారం సుదర్శన్‌రెడ్డి, మల్లేష్‌లు పట్టణానికి రాగా ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐలు రాఘవేందర్, నర్సింహారావు, ఎస్సైలు సైదిరెడ్డి, కిష్ణయ్య, సిబ్బంది లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఆలోచింపజేస్తున్న నాటక పోటీలు

- 11 వ రోజు చేరిన నాటికలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటిక పోటీలు లో భాగంగా సోమవారం 11వ రోజుకు చేరుకున్నాయి. వెంకటేశ్వర స్వామి దేవాలయం మిర్యాలగూడ ప్రధాన పూజారి కారంపూడి రాఘవాచార్యులు, మిర్యాలగూడ సాంస్కృతిక కళావేదిక పూర్వాధ్యక్షుడు గ్యారా సాయిలు, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం పూర్వ ప్రధాన కార్యదర్శి ఏవీఎస్ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం నాటక పోటీలను ప్రారంభించారు.వరంగల్ స్టార్ బ్రదర్ సాంస్కృతిక కళాపరిషత్ వరంగల్ వారిచే లి"విజయానిరుద్ధం"లి పద్య నాటకం ప్రదర్శించారు గత 11 రోజులుగా నిర్వహిస్తున్న పద్య, సాంఘిక నాటిక పోటీలు అలరింపజేస్తున్నాయి. కళాకారులు పోటీలు పడి మరి ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ నాటక పోటీలు పట్టణ ప్రేక్షకులకు ఆకట్టుకుంటున్నాయి. మంగళవారం ఈ జాతీయ స్థాయి పోటీలు ముగియనున్నాయి. అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం వసతి కల్పించారు. ఈ భోజనం వసతికి కళాకారులు విందు భోజనం వలే ఉన్నట్లు కొనియాడారు. అందుకు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం కమిటీ సభ్యులు శాసనసభ్యులు భాస్కర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

నల్లగొండ పట్టణంలో అనూహ్య అభివృద్ధి

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర శేఖర్‌రావు దార్శనికత, ఆలోచనలు, ఆదేశాల కనుగుణంగా నల్లగొండ పట్టణంలో గత 60 సంవత్సరాలుగా చూడని అనూహ్య అభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్ అన్నారు. సోమవారం శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డిని ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నల్గొండ పట్టణంలో నిర్మించనున్న నీలగిరి కళాభారతి, పానగల్ ట్యాంక్ బండ్, వల్లభరావు చెరువు అభివృద్ధి, రహదారుల అభివృద్ధి,విస్తరణ, జంక్షన్‌ల అభివృద్ధి నల్గొండలో నాడు నేడు ఎలా అభివృద్ధి జరుగుతుంది అనే విషయాలను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆయనకు వివరించారు.

ఠానునాయక్ విగ్రహంను ట్యాంక్ బండ్‌పై పెట్టాలి

నవతెలంగాణ-హలియా

తెలంగాణా సాయుధ పోరాట యోధుడు ఠానునాయక్ విగ్రహంను ట్యాంక్ బండ్ పై పెట్టాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం హాలియా పట్టణంలో తెలంగాణా సాయుధ పోరాట యోధుడు ఠానునాయక్ 73 వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నిజామ్ అతని సైన్యం చేసిన దూరాగతాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి భూమిలేని పేదలకు భూమి పంచిన వీరుడు ఠాను నాయక్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రమావత్ నరేష్ నాయక్, కుర్ర దత్తు నాయక్, నెహ్రూనాయక్, కుమార్ నాయక్, రంగానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

హైదరబాద్‌లోని బీజేపి కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి బీసీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో బీసీల సంక్షేమానికి బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి. జాతీయస్థాయిలో బీసీ సంక్షేమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, తదితర సమస్యలపై జాతీయ స్థాయిలో పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉన్న అన్ని పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-నల్లగొండ

గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్‌కి హాజరవుతున్న అభ్యర్థులకు 15 సంవత్సరాల అనుభవం కలిగిన ఆధ్యాపకులతో రూపొందించిన స్టడీ మేటిరియల్‌ని దాదాపు 400 మంది అభ్యర్థులకు సోమవారం గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, శ్రావణ్‌కుమార్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు యామ దయాకర్, అయితగాని స్వామిగౌడ్, మందడీ మధుసుధన్‌రెడ్డి, మైనారిటీ నాయకులు, హన్ను, ఫాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యునిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చండూర్

మండలంలోని కస్తాల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో కారోబార్‌గా పని చేస్తున్న బొమ్మర బోయిన పుష్పలతపై జరిగిన మానసిక దాడికి కారకులైన వార్డు సభ్యుడు జోగి వెంకన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ మురళీధరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడారు. అంతకాలంగా గ్రామపంచాయతీలో కరోబార్గా పనిచేస్తున్నారని, అదే గ్రామానికి చెందిన ఐదవ వార్డ్ సభ్యుడు జోగు వెంకన్న తన విధులకు ఆటంకం కలిగిస్తున్నాడని, మానసికంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. అతని వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ మండల అధ్యక్షుడు ముగుదాల వెంకటేశం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ వర్కర్స్ సంఘం అధ్యక్షుడు ఏర్పుల సైదులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టూటౌన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహారావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ టూటౌన్ పోలీసు ఇన్స్‌పెక్టర్‌గా ఏ.నర్సింహారావు సోమవారం ఇన్‌చార్జి ఇన్స్‌పెక్టర్ రాఘవేందర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఆయన నాగర్ కర్నూల్ డీపీసీఆర్బి నుండి మిర్యాలగూడ టూ టౌన్‌కు బదలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో శాంతి భద్రతలను నిర్వహిస్తానన్నారు.